
యతిరాజనాథవల్లి గోష్ఠి
7-1
ఉణ్ణిలావియ
7-1
ఉణ్ణిలావియ





JAYA SRIMANARAYANA



నమ్మాళ్వార్లు అనుగ్రహించిన
నాల్గువేల పాటలలోని 4వ వేయి

# తిరువాయ్‌మొళి

## 7-1 UNNILAVIYA



SWAMI NAMMALWAR DIVYA THIRUVADIGALE SARANAM



చిత్రాలను
అందించిన వారు

తాత్పర్యం అందించిన పద్మజ గారికి
దాసోహం

అడియేన్
నంబూరు శిరీష
రామానుజ దాసి
గుంటూరు





## తిరువాయి మొఴి* 7 వ పత్తు - 1. ఉణ్ణిలావియ (3561- 3571)

*1. ఉణ్ణిలావియ ఐవరాల్ కుమై తీర్ట్రి । ఎన్నై ఉన్ పాద పంగయం ।
నణ్ణిలా వగైయే । నలివాన్ ఇన్నుం ఎణ్ణు గిన్రాయ్ ॥
ఎణ్ణిలా ప్పెరుమాయనే । ఇమైయోర్ గళ్ ఏత్తుం ఉలగం మూన్రుడై ।
అణ్ణలే అముదే అప్పనే । ఎన్నై ఆళ్వానే ॥ (2) 3561
2. ఎన్నై ఆళుం వన్గోర్ ఐందివై పెయిదు । ఇరాప్పగల్ మోదు విత్తిట్టు ।
ఉన్నైనాన్ అణు గావగై । శెయిదు పోతి కండాయ్ ॥
కన్నలే అముదే కార్ ముగిల్ వణ్ణనే । కడల్ ఞాలం కాక్కిన్ర ।
మిన్ను నేమియినాయ్ । వినై ఏనుడై వేదియనే ॥
3. వేదియా నిర్కుం ఐవరాల్ । వినై ఏనై మోదు విత్తు । ఉన్ తిరువడి
శాదియావగై । నీ తడుత్తు ఎన్ పెరుది వందో ॥
ఆదియాగి అగలిడం పడైత్తు । ఉండు ఉమిజం*దు కడందు ఇడందిట్ట ।
శోది నీణ్ముడి యాయ్ । తొండనేన్ మదుశూదన నే ॥
4. శూదు నానరియా వగై । శుజ*ర్ట్రి ఓర్ ఐవరైకాట్టి । ఉన్ అడి
పోదు నాన్ అణుగావగై । శెయిదు పోది కండాయ్ ॥
యాదుం యావరుం ఇన్రి । నిన్ అగంబాల్ ఒడుక్కి । ఓరాలిన్ నీళ్ ఇలై
మీదు శేర్ కుజ*వి । వినై ఏన్ వినై తీర్ మరుందే ॥
5. తీర్ మరుందు ఇన్రి ఐందునోయ్ అడుం । శెక్కిలిట్టు తిరిక్కుం ఐవరై ।
నేర్ మరుంగు ఉడైత్తా అడైత్తు । నెగిజ్* ప్పాన్ ఒక్కిన్రాయ్ ॥
ఆర్ మరుందు ఇని ఆగువార్ । అడలాజి* ఏంది అశురర్ వన్ కులం ।
వేర్ మరుంగు అరుత్తాయ్ । విణ్ణులార్ పెరుమానేయో ॥
6. విణ్ణులార్ పెరు మార్కు అడిమై శెయి వారైయుం । శెరుం ఐంబులనివై ।
మణ్ణుళ్ ఎన్నై ప్పెర్ట్రాల్ । ఎన్ శెయ్యా మర్ట్రు నీయుం విట్టాల్ ॥
పణ్ణుళాయ్ కవిత న్నుళాయ్ । పత్తియి నుళ్ళాయ్ పరమీశనే । వందెన్
కణ్ణుళాయ్ నెంజుళాయ్ । శొల్లుళా ఒన్రు శొల్లాయే ॥
7. ఒన్రు శొల్లి ఒరుత్తినిల్ నిర్కిలాద । ఓర్ ఐవర్ వన్ కయ వరై ।
ఎన్రు యాన్ వెల్ కిర్పన్ । ఉన్ తిరువరుళ్ ఇల్లైయేల్ ॥
అన్రు దేవర్ అశురర్ వాంగ । అలై కడల్ అరవం అళావి । ఓర్
కున్రం వైత్త ఎందాయ్ । కొడియేన్ పరుగు ఇన్నముదే ॥

8. ఇన్ అముదెన తోన్రి । ఓర్ ఐవర్ యావరైయుం మయక్క । నీవైత్త
మున్న మాయం ఎల్లాం । ముజు*వేర్ అరిందు ॥ ఎన్నై ఉన్
శిన్నముం తిరుమూర్తియుం । శిందిత్తు ఏత్తి కైతొజ*వే అరుళ్ ఎనక్కు ।
ఎన్నమ్మా ఎన్ కణ్ణా । ఇమైయోర్ తంకులం ముదలే ॥
9. కులముదల్ అడుం తీవినై । క్కొడువన్ కుజ*యినిల్ వీజ్* క్కుం ఐవరై ।
వలముదల్ కెడుక్కుం । వరమే తందరుళ్ కండాయ్ ॥
నిలముదల్ ఇని ఎవ్వుల గుక్కుం । నిర్పన శెల్వన ఎన । ప్పొరుళ్
పలముదల్ పడైత్తాయ్ । ఎన్ కణ్ణా ఎన్ పరం శుడరే ॥
10. ఎన్ పరం శుడరే ఎన్రు ఉన్నై అలర్ట్రి । ఉన్ ఇణై తామరై గట్కు ।
అన్బురుగి నిర్కుం । అదు నిర్కచ్చు మడు తందాయ్ ॥
వన్ పరంగళ్ ఎడుత్తు ఐవర్ దిశైదిశై । వలిత్తు ఎర్ట్రి గిన్రనర్ ।
మున్ పరవై కడైందు । అముదం కొండ మూర్తియో ॥
*11. కొండమూర్తి ఓర్ మూవరాయ్ । కుణంగళ్ పడైత్తు అళిత్తు క్కెడుక్కుం । అ
ప్పుండరీక కొప్పూజ్* । పునల్ పళ్ళి అప్పనుక్కే ॥ తొండర్
తొండర్, తొండర్ తొండన్ శడగోపన్ । శొల్ ఆయిరత్తుళ్ ఇప్పత్తుం ।
కండు పాడవల్లార్ । వినై పోం కంగులుం పగలే ॥ (2) 3571

# THIRUVAIMOZHI 7-1 UNNILAVIYA




## తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

**ఉణ్ణిలావియ అవతారిక:**

అలర్ మేల్ మఙ్ఞై తాయార్ల పురుషకారంతో శరణాగతి చేసినా, ఆళ్వార్ల ద్వారా ఈ తి.మొ. ప్రబంధం పూర్తి చేయించదలచిన సర్వేశ్వరుడు ఆళ్వార్లను స్వీకరించలేదు. దానితో దుఃఖితులైన స్వామి నమ్మాళ్వార్లు "నన్ను స్వీకరించకుండా పంచేద్రియాలలో పడద్రోసి బాధించడం నీకు తగునా?" అంటూ ఈ తి.మొ.లో విలపిస్తున్నారు.

తి.మొ.(7-1-1) పాశురంలో "అసంఖ్యేయమైన ఆశ్చర్యకర చేష్టితములు చేసేవాడా! నిత్యసూరులచే స్తుతించబడేవాడా! ముల్లోకాలకు స్వామియైనవాడా! అమృతము వలె భోగ్యభూతుడా! ఓ తండ్రీ! నన్నేలువాడా! లోపలున్న పంచేద్రియాలతో బాధపెట్టి, నన్ను నీ శ్రీపాదపద్మములను చేరనివ్వకుండా ఇంకనూ బాధపెట్టాలని ఆలోచిస్తున్నావు! (ఇది నీకు యుక్తము కాదయ్యా!)" అంటూ విలపిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

## AVATHARIKA, PASURAM 1

## 1-4-2023



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR






# THIRUVAIMOZHI 7-1

## UNNILAVIYA




చావు లేకుండా చేసే మందు ఉందా!!
ఉంటే ఎక్కడుంది??!!
ఏ రోగానికైనా ఒకటే మందు!!!

తి.మొ.(7-1-2) పాశురంలో "నన్ను వశపరచుకున్న క్రూరమైన సాటిలేని ఈ పంచేద్రియాలను సృజించి, రేయింబవళ్ళు పీడించేలా చేసి, నిన్ను నేను చేరకుండా ఉండేలా చేసి పోయావు కదా! పటికబెల్లం అమృతము వలె భోగ్యభూతుడా! వర్షాకాల దట్టమైన మేఘపు కాంతిని పోలిన వర్ణము కలవాడా! సముద్రంచే చుట్టబడిన భూమిని ప్రకాశవంతమైన చక్రమును ధరించి రక్షించేవాడా! పాపాత్ముడనైన నాకు (సులభంగా కాక ) వేదసహాయంతో మాత్రమే నీవు తెలియబడేలా అయ్యావు" అంటూ తన బాధను తెలియచేద్దామంటే వీలు లేకుండా దూరంగా వెళ్ళిన పరమాత్మని ప్రశ్నిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(7-1-3) పాశురంలో "వేధిస్తున్న పంచేద్రియములచే పాపాత్ముడనైన నన్ను బాధపెట్టి, నీ దివ్య శ్రీపాదపద్మములను పొందకుండా అడ్డగించి నీవు ఏమి పొందుతావయ్యా? అయ్యో! జగత్తుకు మూలకారణుడవై, విశాలమైన భూమిని సృజించి, (ప్రళయసమయంలో రక్షణార్థమై) మ్రింగి, (తదనంతరం) బయల్పరచి, (త్రివిక్రమునిగా) కొలిచి, (శ్వేతవరాహంగా అండభిత్తి నుండి) విడదీసి, ఉజ్వలమైన దీర్ఘమైన కిరీటము కలవాడా! చపలచిత్తుడనైన నాయొక్క మధుసూదనా!" అంటూ జగత్సృష్ట్యాది వ్యాపారాలన్నీ చేసే సర్వేశ్వరుడు తనని మాత్రం ఎందుకు బాధపెడుతున్నాడని ప్రశ్నిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

## PASURAM 2,3

## 2-4-2023

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



# THIRUVAIMOZHI 7-1 UNNILAVIYA







7-1-4

## PASURAM 4

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

తి.మొ.(7-1-4) పాశురంలో "చేయదగిన పని (మోక్షసాధన) ఏదో నేను తెలుసుకోలేకుండా భ్రమింపచేసి, నీ శ్రీపాదపద్మములను పొందకుండా చేసి పోయావు కదా! సకల చేతనాచతనాలు ఒక్కటీ మిగలకుండా (భద్రంగా) నీ కడుపులో ఉంచి ఒక పొడవైన మర్రి ఆకుపై పవళించిన బాలుడవై... పాపాత్ముడనైన నా పాపములను తీర్చే మందైనవాడా!" అంటూ అఘటితఘటనా సమర్ధుడైన సర్వేశ్వరుడు తన పాపములను తొలగించక శబ్దాది విషయాలలో తనను ముంచేసినందుకు చింతిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

## 2-4-2023


## ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# THIRUVAIMOZHI 7-1 UNNILAVIYA




## 7-1-5

## NITYASURULU

























## 7-1-6

పరమాత్మ ఆళ్వార్లకు అన్ని ఉపకారాలు చేసాడు, ఒక్కటి తప్ప... ఏమిటది? ఆళ్వార్లు దేనిని "పాపం" అంటున్నారు?

తి.మొ.(7-1-5) పాశురంలో "నివారణ మందులేని ఐదు (శబ్దాది)విషయాలనే వ్యాధుల చేత బాధిస్తున్న ఈ శరీరమనే యంత్రములో వేసి, త్రిప్పుతున్న పంచేద్రియాలను చుట్టూ ఉంచి, (నన్ను నీ) దగ్గరకు రానివ్వకుండా చేస్తున్నావు! ఇక ఔషధము వలె అయ్యేవారు ఎవరు? యుద్ధోన్ముఖమైన సుదర్శనమును ధరించి, రాక్షసుల యొక్క క్రూరమైన వంశమును సమూలంగా నాశనం చేసినవాడా! నిత్యసూరి నిర్వాహకుడా!" అంటూ సర్వరక్షకుడే రక్షించకపోతే ఇక రక్షించేవారెవరంటూ దుఃఖిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(7-1-6) పాశురంలో "పరమపదంలోని వైకుణ్ఠనాథునికి కైంకర్యం చేసేవారిని కూడా బాధించేవి ఈ పంచేద్రియములు... (అటువంటిది) భూలోకంలోని నన్ను పట్టుకుంటే.. ఇక నీవు కూడా వదిలేస్తే.. ఏమి చెయ్యాలి? పరాత్పరా! నీవు నా ఆర్తధ్వనిలోనూ, కవితలోనూ, నా భక్తిలోనూ, నేత్రములలోనూ, మనస్సులోనూ, మాటలోనూ ఉన్నావు (కానీ నేరుగా) వచ్చి ఒక్కమాట (మాశుచః) చెప్పు" అంటూ శిథిలమైపోతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

## PASURAM 5,6

3-4-2023

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

THIRUVAIMOZHI 7-1 UNNILAVIYA




# 7-1-7

## 3-4-2023

తి.మొ.(7-1-7) పాశురంలో "ఒక మాట చెప్పడం, ఒక పద్ధతిగా ఉండడం చేయని క్రూరమైన ఐదుగురు బలిష్టులైన ఇంద్రియాలనే దుష్టులను నీ దివ్యమైన అనుగ్రహం లేకుండా ఎలా జయించగలను?! ఆనాడు (క్షీరసాగరమథన సమయంలో) దేవాసురులు మథనము చేయగా అలలతో కూడిన సముద్రమందు వాసుకిని (త్రాడుగా) చుట్టి, సాటిలేని మందర పర్వతాన్ని నిలిపిన నా స్వామీ! పాపాత్ముడనైన నేను పానం చేయుటకు భోగ్యమైన అమృతము వంటివాడా?" అంటూ ఇంద్రియాలను జయించడం సర్వేశ్వరుని అనుగ్రహం వలననే అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు

# THIRUVAIMOZHI 7-1 UNNILAVIYA







ఇంద్రియాలు మిమ్మల్ని బాధిస్తున్నాయా? దురలవాట్లతో బాధపడుతూ, వాటిని వదలలేకపోతున్నారా?!
ఐతే ఇవి చదవండి, ఖచ్చితంగా మానేస్తారు!!
మొత్తంగా ఈ ఉణ్ణిలావియ పాశురాలలో ఏం చెప్పారు?

తి.మొ.(7-1-8) పాశురంలో "భోగ్యమైన అమృతములు అనిపించే విధంగా ఉండి, ఎంతటి వారినైనా మోహింప చేసేలా... నీవు కల్పించిన అనాదియైన ఈ మాయలన్నిటినీ సమూలంగా ఛేదించి.., నేను నీ చిహ్నములను, దివ్యమఙ్గళ విగ్రహమును ధ్యానించి, స్తుతించి, చేతులారా నమస్కరించేలా నన్ను అనుగ్రహించవయ్యా! నాకు తల్లివంటివాడా! నా కృష్ణయ్యా! నిత్యసూరి నిర్వాహకా!" అంటూ త్రికరణములతో నిత్యము స్వామిని సేవించే భాగ్యమును ఇమ్మని అర్థిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-1-9) పాశురంలో "వంశనాశన కారణమైన పాపములకు మూలమైనవి, క్రూరమైనవి, దాటలేని గోతిలో పడవేసేవి అయిన పంచేద్రియముల బలమును సమూలంగా నశింపచేసే అనుగ్రహాన్ని ప్రసాదించు...
భూమి మొదలైన సకలలోకాలలో స్థావర జంగమాది సకల పదార్థాలనూ సృష్టి సమయంలో సృజించిన నా కృష్ణయ్యా! నా పరంజ్యోతి స్వరూపా!" అంటూ ప్రార్థిస్తున్నారు ఆళ్వార్లు.

**4-4-2023**

**PASURAM 8,9**

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు



# THIRUVAIMOZHI 7-1 UNNILAVIYA




పరంజ్యోతి స్వరూపుడు



శ్రీపాదపద్మములు

7-1-10
















7-1-11

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

తి.మొ.(7-1-10) పాశురంలో "నా పరంజ్యోతి స్వరూపా! అని నిన్ను పలవరిస్తూ నీ శ్రీపాదపద్మముల యందు ప్రీతిని కలిగి ఉండవలసిన భాగ్యముండగా (శరీరమనే) బరువును ఇచ్చావు, క్రూరమైన విషయవాసనల భారం మోయించి, పంచేద్రియములు అన్ని దిక్కుల యందు ఈడ్చి బాధిస్తున్నాయయ్యా! మునుపు క్షీరసాగరమథనాన్ని చేసి అమృతాన్ని తీసిన స్వామీ!" ఆ రూపాన్ని దర్శింపచేయమని ప్రార్థిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(7-1-11) పాశురంలో "సాటిలేని త్రిమూర్తుల స్వరూపము తానే అయ్యి, త్రిగుణాలతోను సృష్టి-స్థితి-సంహారాలు చేస్తూ, తిరునాభీకమలంతో క్షీరసాగరంలో పవళించిన శేషశాయికి దాసుల దాసుల దాసులకు దాసులైన స్వామి నమ్మాళ్వార్లు అనుగ్రహించిన వేయి పాశురాలలో ఈ పది పాశురాలు పాడేవారికి రేయిపగలూ (సర్వకాలములయందు) పాపములు నశించును" అంటూ ఫలశ్రుతిని కృప చేస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.

**4-4-2023**

**PASURAM 10,11**

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR


యతిరాజనాథవల్లి గోష్ఠి
7-2
కజ్జలుమ్
7-2
కజ్జలుమ్

# BOMMALA NALAYIRAM








## 7-2 KANGULUM




తాత్పర్యం అందించిన పద్మజ గారికి
దాసోహం



చిత్రాలను అందించిన వారు

అడియేన్ నంబూరు శిరీష రామానుజ
దాసి గుంటూరు



## తిరువాయి మొజి*

7 వ పత్తు - 2. కంగులుం పగలుం (కోయిల్ తిరువాయ్ మొజి*) (3572- 3582)

*1. కంగులుం పగలుం కణ్ తుయిల్ అరియాళ్ । కణ్ణనీర్ కైగళాల్ ఇరైక్కుం ।
శంగు శక్కరంగళ్ ఎన్రు కైకూప్పుం । తామరై కణ్ ఎన్రే తళరుం ॥
ఎంగనే తరిక్కేన్ ఉన్నైవిట్టు ఎన్నుం । ఇరునిలం కై తుజా* ఇరుక్కుం ।
శెం కయల్ పాయ్ నీర్ తిరు వరంగత్తాయ్ । ఇవళ్ తిరత్తె ఎన్ శెయ్ గిన్రాయే ॥ (2) 3572
2. ఎన్ శెయ్ గిన్రాయ్ ఎన్ తామరై క్కణ్ణా ఎన్నుం । కణ్ణీర్ మల్గ ఇరుక్కుం ।
ఎన్ శెయ్ గేన్ ఎరినీర్ తిరు వరంగత్తాయ్ ఎన్నుం । వెవ్వుయిర్ తుయిర్ తురుగుం ॥
మున్ శెయిద వినైయే ముగప్పడా ఎన్నుం । ముగిల్ వణ్ణా తగువదో ఎన్నుం ।
మున్ శెయిదు ఇవ్వులగు ముండు మిళంద అళందాయ్ । ఎన్కొలో ముడిగిన్ర తివట్కే ॥
3. వట్కిలళ్ ఇరైయుం మణివణ్ణా ఎన్నుం । వానమే నోక్కు మైయాక్కుం ।
ఉట్కు డై అశురర్ ఉయిరెల్లాముండ । ఒరువనే ఎన్నుం ఉళ్ళురుగుం ॥

కట్కిలీ ఉన్నై కాణుమా రరుళాయ్ । కాకుత్తా కణ్ణనే ఎన్రుం ।
తిట్కొళ్ మదిళ్ శూజ్* తిరువరంగత్తాయ్ । ఇవళ్ తిరత్తు ఎన్ శెయిదిట్టాయే ॥
4. ఇట్టకాలిట్ట కైగళాయ్ ఇరుక్కుం । ఎజుం*దులా మయంగుం కైకూప్పుం ।
కట్టమే కాదల్ ఎన్రు మూర్చిక్కుం । కడల్ వణ్ణా కడియై కాణ్ ఎన్నుం ॥
వట్టవాయ్ నేమి వలం కైయా ఎన్నుం । వందిడాయ్ ఎన్రెన్రే మయంగుం ।
శిట్టనే శెజు*నీర్ తిరువరంగత్తాయ్ । ఇవళ్ తిరత్తు ఎన్ శిందిత్తాయే ॥
5. శిందిక్కుం దిశైక్కుం తేరుం కై కూప్పుం । తిరువరంగ త్తుళ్ళాయ్ ఎన్నుం
వందిక్కుం । ఆంగే మజై* కణ్ణీర్ మల్గ । వందిడాయ్ ఎన్రెన్రే మయంగుం ॥
అందిపోదు అవుణన్ ఉడల్ ఇడందానే । అలైకడల్ కడైంద ఆరముదే ।
శందిత్తు ఉన్ శరణం శార్వదే వలిత్త । తైయలై మైయల్ శెయిదానే ॥
6. మైయల్ శెయిదెన్నై మనం కవరందానే ఎన్రుం । మామాయనే ఎన్నుం ।
శెయ్యవాయ్ మణియే ఎన్నుం । తణ్ పునల్ శూజ్* తిరువరంగత్తుళ్ళా ఎన్నుం ॥
వెయ్యవాళ్ తండు శంగు శక్కరం విల్లేందుం । విణ్ణోర్ ముదల్ ఎన్నుం ।
పైకొళ్ పాంబణై యాయ్ ఇవళ్ తిర త్తరుళాయ్ । పావియేన్ శెయర్ పాలదువే ॥
7. పాల తున్బంగళ్ ఇన్బంగళ్ పడైత్తాయ్ । పర్ట్రు ఇలార్ పర్ట్ర నిన్రానే ।
కాల శక్కరత్తాయ్ కడల్ ఇడంకొండ । కడల్ వణ్ణా కణ్ణనే ఎన్నుం ॥
శేల్ కొళ్ తణ్ పునల్ శూజ్* తిరువరంగత్తాయ్ ఎన్నుం । ఎన్ తీర్తనే ఎన్నుం ।
కోల మామజై* క్కణ్ పనిమల్గ ఇరుక్కుం । ఎన్ను డై క్కోమళ క్కొజుం*దే ॥
8. కొజుం*ద వానవర్ గట్ కెన్నుం । కున్రేంది కోనిరై కాత్తవ నెన్నుం ।
అజుం* తొజుం* ఆవి అనల వెవ్వుయిర్కుం । అంజన వణ్ణనే ఎన్నుం ॥
ఎజుం*దు మేల్ నోక్కి ఇమై ప్పిలళ్ ఇరుక్కుం । ఎంగనే నోక్కు గేన్ ఎన్నుం ।
శెజుం* తడం పునల్ శూజ్* తిరు వరంగత్తాయ్ । ఎన్ శెయిగేన్ ఎన్ తిరుమగట్కే ॥
*9. ఎన్ తిరుమగళ్ శేర్ మార్బనే ఎన్నుం । ఎన్ను డై ఆవియే ఎన్నుం ।
నిన్ తిరు వెయిర్టాల్ ఇడందు నీకొండ । నిలమగళ్ కేళ్వనే ఎన్నుం ॥
అన్రు ఉరు ఏజుం* తజు*వి నీకొండ । ఆయ్ మగళ్ అన్బనే ఎన్నుం ।
తెన్ తిరువరంగం కోయిల్ కొండానే । తెళిగిలేన్ ముడివు ఇవళ్ తనక్కే ॥ (2)
10. ముడివు ఇవళ్ తనక్కు ఒన్రు అరిగిలేన్ ఎన్నుం । మూ ఉలగు ఆళియే ఎన్నుం ।
కడి కమజ్* కొన్రై చడైయనే ఎన్నుం । నాన్ ముగ క్కడవుళే ఎన్నుం ॥
వడి ఉడై వానోర్ తలైవనే ఎన్నుం । వణ్ తిరువరంగనే ఎన్నుం ।

*11. ముగిల్ వణ్ణన్ అడియే అడైందరుళి శూడి ఉయిందవన్ । మొయి పునల్ పొరునల్ ।
తుగిల్వణ్ణ తూనీర్ శేర్పన్ । వణ్ పొజి*ల్ శూజ్* వణ్ కురుగూర్ శడగోపన్ ॥
ముగిల్వణ్ణ నడిమేల్ శొన్న శొల్ మాలై । ఆయిరత్తు ఇప్పత్తుం వల్లార్ ।
ముగిల్వణ్ణ వానత్తు ఇమైయవర్ శూజ* ఇరుప్పర్ । పేరిన్బ వెళ్ళత్తే ॥ (2) 3582



# THIRUVAIMOZHI 7-2 KANGULUM










**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

పరమాత్మకు కైంకర్యం(సేవ) చేయాలనే కోరిక ఎలా కలుగుతుంది?
ఉణ్ణిలావియలో మొత్తంగా ఏం చెప్పారు?

కఙ్గులుమ్ అవతారిక: స్వామి నమ్మాళ్వార్లు భగవత్ విశ్లేషాన్ని తట్టుకోలేక పెరియపెరుమాళ్ సన్నిధిలో ప్రపత్తి చేసి, అక్కడ కూడా ఫలం లభించక పోయేసరికి పిరాట్టి అవస్థను పొంది శిథిలమవుతుంటే, ఆమె తల్లి అవస్థలో "మా అమ్మాయి విషయంగా నీవు ఏమి చేయాలనుకుంటున్నావు?" అంటూ శ్రీ రఙ్గనాథుని ప్రశ్నించే పాశురాలే ఈ కఙ్గులుమ్ తి.మొ.
తి.మొ.(7-2-1) పాశురంలో "రేయింబవళ్ళూ కంటికి నిద్ర ఎఱుగదు, కన్నీటిని చేతులతో జల్లుతుంది(తుడుస్తుంది), శంఖము-చక్రము అని చేతులు జోడిస్తుంది, పద్మముల వంటి తిరునేత్రములు అంటుంది, ఎలా జీవించేది నిన్ను వదలి అంటుంది, విశాలమ్మైన ఈ భూమిని తడుముతూ ఉంటుంది, అందమ్మైన చేపలు తుళ్ళిపడే నీటి సమృద్ధి కల శ్రీరఙ్గములో వేంచేసి ఉన్నవాడా! ఈమె విషయమ్మై ఏమి చేయాలనుకుంటున్నావు?" అంటూ మాటలకందని తన బిడ్డ స్థితిని శ్రీరఙ్గనాథునికి విన్నవిస్తూ ప్రశ్నిస్తున్నారు తిరుతాయార్ అవస్థలో స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(7-2-2) పాశురంలో "పుణ్డరీకాక్షుడా! ఏమి చేస్తున్నావు అంటుంది, కన్నుల వెంట నీరు తిరుగుతూ ఉంటుంది, అలలతో కూడిన నీరు కల శ్రీరఙ్గనాథా! ఏమి చేసేది అంటుంది, వేడి నిట్టూర్పులు విడుస్తూ కరిగిపోతున్నది, ఈ లోకాన్ని సృజించి - ఆరగించి - బయల్పరచి - కొలిచినవాడా! అంటున్నది, ఈమె స్థితి ఏవిధంగా పరిణమిస్తుందో!?" అంటూ దుఃఖిస్తున్నారు తిరుతాయార్లు.

**5-4-2023**

**AVATHARIKA,PASURAM 1,2**

**చిత్రాలను అందించిన వారు**

**అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు**




# THIRUVAIMOZHI 7-2 KANGULUM



SRIRANGAM













7-2-3

7-2 -4





తల్లి









6-4-2023





7-2-5







## PASURAM 3,4,5

తాత్పర్యం అందించిన పద్మజ గారికి
దాసోహం
అడియేన్ నంబూరు శిరీష రామానుజ
దాసి గుంటూరు


తి.మొ.(7-2-3) పాశురంలో "(మా అమ్మాయి) కొంచెం కూడా సిగ్గుపడకుండా మణివర్ణుడా! (అంటూ భర్తపేరు) అంటున్నది, మైమరచిపోతున్నది, బలిష్ఠులైన అసురలను నశింపచేసిన అద్వితీయుడా! అంటున్నది, లోలోపల కరిగిపోతున్నది, కంటికి కనపడనివాడా! నిన్ను సేవించే భాగ్యాన్ని అనుగ్రహించు, కాకుత్థ్స కులతిలకా (రామా)! కృష్ణా! అంటున్నది, ధృడమైన ధ్వజములతో ప్రాకారాలతో చుట్టబడిన శ్రీరఙ్గమునందు పవళించిన స్వామీ! ఈమె విషయమై ఏమి చేసావు?" అంటూ నాయికతల్లి ప్రశ్నిస్తున్నది.


తి.మొ.(7-2-4) పాశురంలో "చేయి, కాలు కదల్చలేని స్థితిలో ఉంటున్నది, (అంతలోనే) లేచి, తిరిగి, (మరల) మోహపడుతున్నది, చేతులు జోడిస్తుంది, (విశ్లేషదుఃఖం వల్ల) చెడ్డదైన ప్రేమ అంటూ మూర్ఛిల్లుతుంది, సముద్రవర్ణుడా! క్రూరుడవు సుమా! అంటున్నది, చుట్టూ ముఖములున్న చక్రమును దక్షిణ హస్తమందున్నవాడా! అంటున్నది, వేంచేయవయ్యా అంటూ అంటూ మోహపడుతున్నది, శిష్టుడా(తిరుమాల్)! సమృద్ధమైన నీరు కల శ్రీరఙ్గనాథుడా! ఈమె విషయమై ఏమి ఆలోచించావు?" అంటూ నాయికతల్లి ప్రశ్నిస్తున్నది.

తి.మొ.(7-2-5) పాశురంలో " (నీ సౌందర్యాదులను) ధ్యానిస్తుంది, మోహపడిపోతుంది, మరల తెలివి తెచ్చుకుంటుంది, శ్రీరఙ్గనాథుడా! అంటున్నది, నమస్కరిస్తుంది, అలాగే ఉండి కన్నీటి వర్షంతో (నిన్ను) వేంచేయమని అంటూ అంటూనే మోహపడుతున్నది, సంధ్యాసమయంలో హిరణ్యుని శరీరము చీల్చినవాడా! అలలతో కూడిన సముద్రాన్ని చిలికిన పరిపూర్ణామృతమా! (నిన్ను) సమీపించి, నీ తిరువడిగళ్ళను పొందాలనే పట్టుదల కల ఈ నాయికను భ్రమింపచేసినవాడా!" అంటున్నారు నాయికతల్లి.



# THIRUVAIMOZHI 7-2 KANGULUM






7-2-6








7-2-7

## PASURAM 6,7

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

6-4-2023

తి.మొ.(7-2-6) పాశురంలో "మైమరపింపచేసి, నా మనస్సును అపహరించినవాడా! అంటున్నది, మహామాయావి అంటున్నది, ఎర్రని అధరములు కల మాణిక్యమా అంటున్నది, చల్లని నీటితో అవరింపబడిన శ్రీరఙ్గనివాసా అంటున్నది, క్రూరములైన కత్తి, గద, శంఖము, చక్రము, విల్లు ధరించిన నిత్యసూరి నిర్వాహకుడా! అంటున్నది, విశాలమైన ఫణములు కల ఆదిశేషుని పర్యంకంగా కలవాడా! ఈమె విషయమై పాపాత్మురాలనైన నేను చేయవలసినదేమో అనుగ్రహించు" అంటూ నాయిక స్థితికి తనను తాను నిందించుకుంటున్నారు తిరుతాయార్లు.

తి.మొ.(7-2-7) పాశురంలో "ఆయా స్థలముల యందు దుఃఖములను, సుఖములను సృజించినవాడా! వేరొక సాధనము లేనివారికి ఆశ్రయమైనవాడా! కాలచక్రధారీ! సముద్రంలో నివశించే సముద్రవర్ణుడా! శ్రీకృష్ణా! అంటున్నది
చేపలు తుళ్ళిపడే చల్లని నీటితో ఆవరించిన శ్రీరఙ్గనాథా! అంటున్నది, నన్ను పరిశుద్ధురాలిని చేసినవాడా! అంటున్నది... అందమైన గొప్పదైన చల్లనైన నేత్రాలు కన్నీరు వర్షిస్తుండగా నా కోమలవల్లి (చిగురువంటి సుకుమారి)!" అంటూ బాధపడుతున్నారు తల్లి అవస్థలో స్వామి నమ్మాళ్వార్లు.



# THIRUVAIMOZHI 7-2 KANGULUM







## 7-2-2023

## PASURAM 8,9

తాత్పర్యం అందించిన పద్మజ గారికి
దాసోహం

**ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR**


ఈ తి.మొ. విన్నవారికి కలుగు ఫలమేమిటి?
శ్రీదేవి, భూదేవి నీళాదేవి తాయార్లను ముగ్గురినీ సంభోదించిన పాశురమేది?

తి.మొ.(7-2-8) పాశురంలో "నిత్యసూరి నిర్వాహకుడా! అంటుంది, (గోవర్ధన)గిరినెత్తి గోసమూహమును కాపాడినవాడా! అంటుంది, ఏడుస్తుంది, నమస్కరిస్తుంది, ఆత్మ దగ్ధమయ్యేలా వేడినిట్టూర్పులు విడుస్తుంది, శ్యామల వర్ణుడా! అంటుంది, (అంతలోనే)పైకి లేచి రెప్పవేయకుండా చూస్తూ ఉంటుంది, (నీవు కానరాక పోయేసరికి) ఎలా దర్శించేది అంటుంది, సమృద్ధమైన జలములచే ఆవరించబడిన శ్రీరఙ్గనివాసా! లక్ష్మీతుల్యురాలైన ఈమెకు నేనేమి చేసేది?" అంటున్నది నాయికతల్లి.
తి.మొ.(7-2-9) పాశురంలో " నా లక్ష్మీదేవిని వక్షస్థలమందు అంటుంది, నా ప్రాణభూతుడా అంటుంది, నీ దివ్యమైన దంతములతో (అండభిత్తి నుండి) విడదీసి నీవు స్వీకరించిన భూదేవికి వల్లభుడా! అంటుంది, ఆనాడు (కృష్ణావతారంలో) పిడుగు వలె (గర్జించే) ఏడెద్దులను తడిమి(ఓడించడం ద్వారా) స్వీకరించిన నప్పిన్నైపిరాట్టికి ప్రియమైనవాడా! అంటుంది, దక్షిణాన ఉన్న శ్రీరఙ్గాన్ని నివాసస్థానంగా స్వీకరించినవాడా! ఈమె దుఃఖమునకు అవధి తెలియడం లేదు" అంటూ దిగులుపడుతున్నారు నాయికతల్లి.



# THIRUVAIMOZHI 7-2 KANGULUM














ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR


7-2-10



ALWARTHIRUNAGARI








7-2-11

NITYASURULU



## 7-4-2023

## PASURAM 10,11

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

తి.మొ.(7-2-10) పాశురంలో "ఈమె తన దుఃఖం తీరే ఉపాయమొక్కటీ ఎరుగను అంటుంది, ముల్లోకాలను పాలించువాడా అంటుంది, పరిమళభరితమైన కొన్న పుష్పమును ధరించిన జటధారి నిర్వాహకుడా(అంతర్యామి) అంటుంది, చతుర్ముఖ బ్రహ్మకు నిర్వాహకుడా(అంతర్యామి) అంటుంది, (సారూప్య)దివ్యతిరుమేని కల నిత్యసూరులకు నాయకుడా! అంటుంది, ఉదారమైన శ్రీరఙ్గనాథా అంటుంది, నీ శ్రీపాదపద్మములను పొందలేనివారి వలె ఉండి... ఈమె మేఘవర్ణుని యొక్క తిరువడిగళ్ళను సమీపించి పొందింది" అంటున్నారు తాయ్ మార్ అవస్థలో స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(7-2-11) పాశురంలో "మేఘవర్ణుని యొక్క తిరువడిగళ్ళను సమీపించి, అనుగ్రహాన్ని పొంది ఉజ్జీవించినవారు (మరియు) పుష్కలమైన జలసమృద్ధి కల తిరుతామ్రపర్ణి నది, తెల్లని వస్త్రము వలె స్వచ్ఛమైన నీరు, అందమైన తోటలచే చుట్టబడిన ఆళ్వార్ తిరునగరికి నిర్వాహకులైన శ్రీమత్ శఠకోపమునులు...
మేఘవర్ణుని శ్రీపాదములపరంగా అనుగ్రహించిన పాశురమాలికలు వెయ్యిలో ఈ పది పాశురాలు అధికరించినవారు... మేఘవర్ణము కల శ్రీవైకుణ్ఠమునందు నిత్యసూరులచే పరివేష్ఠితమైన గొప్ప ఆనందసాగరమందు అవగాహిస్తారు" అంటూ  ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.





7-3

వెళ్ళైశురిశజ్గ


7-3

వెళ్ళైశురిశజ్గ



JAYAHO RAMANUJA







# 7-3 VELLAI SURISANGU




## దాసోహం



తాత్పర్యం అందించిన పద్మజ గారికి
దాసోహం



చిత్రాలను అందించిన వారు
అడియేన్ నంబూరు శిరీష రామానుజ
దాసి గుంటూరు

## 7వ పత్తు- 3. వెళ్ళైశురిశజ్గు

(భగవన్నామము విని మత్తు వదలిన వెనుక,
తల్లి, చెలులు వారించుచున్నను, నాయకి తిరుప్పేరైకు
వెళ్లుదునని ధైర్యముగా చెప్పుట)

*1. వెళ్ళై శురిశఙ్గొడు ఆఴి ఏన్ది। త్తామరైక్కణ్ణన్ ఎన్నెఞ్జినూడే।
పుళ్ళైక్కడాకిన్ఱ ఆఱ్ఱైక్కాణీర్। ఎన్శొల్లి శొల్లుగేన్ అన్నైమీర్ గాళ్।
వెళ్ళచ్చుగమ్ అవన్ వీత్తిరున్ద। వేద ఒలియుమ్ విఴా ఒలియుమ్।
పిళ్ళైక్కుఴా విళై యాట్టు ఒలియుమ్ అఱా। త్తిరుప్పేరైయిల్ శేర్వన్ నానే॥ 3583

2. నానమ్ కరుజ్గుఴల్ తోఴిమీర్ గాళ్। అన్నైయర్ గాళ్ అయల్ చ్చేరియార్గాళ్।
నానిత్తని నెఞ్జమ్ కాక్కమాట్టేన్। ఎన్ వశమన్ఱిదిరాప్పుగల్ పోయ్।
తేన్మొయ్త్త పూమ్బొఴిల్ తణ్ పణైశూఴ్। తెన్ తిరుప్పేరైయిల్ వీత్తిరున్ద।
వానప్పిరాన్ మణివణ్ణన్ కణ్ణన్। శెమ్ కనివాయిన్ తిఱత్తదువే॥ 3584

3. శెమ్కనివాయ్ ఇన్ తిఱత్తదాయుమ్। శెమ్శుడర్ నీళ్ ముడిత్తాఴ్న్దదాయుమ్।
శఙ్గొడుశక్కరమ్ కణ్డుగన్దుమ్। తామరైక్కణ్గళుక్కఱ్ఱు తీర్ న్దుమ్।
తిజ్గళుమ్నాళుం విఴా అఱాద। తెన్ తిరుప్పేరైయిల్ వీత్తిరున్ద।
నజ్గళ్ పిరానుక్కెన్ నెఞ్జమ్ తోఴి। నాణుం నిఱైయుం ఇఴన్దదువే॥ 3585

4. ఇఴన్ద ఎమ్ మామైత్తిఱత్తు ప్పోన। ఎన్నెఞ్జినారుం అఙ్గే ఒఴిన్దార్।
ఉఴన్దు ఇని ఆరైకొణ్డు ఎన్ ఉశాకో। ఓదక్కడలొలిపోల। ఎజ్గుమ్
ఎఴున్ద నల్ వేదత్తొలి నిన్ఱు ఓజ్గు। తెన్ తిరుప్పేరైయిల్ వీత్తిరున్ద।
ముఴజ్గుశజ్గక్కైయన్ మాయత్తాఴ్న్దేన్। అన్నైయర్ కాళెన్నై ఎన్మునివ్వే॥ 3586

5. మునిన్దు శకడముదైత్తు మాయప్పేయ్ ములై ఉణ్డు। మరుతిడైపోయ్।
కనిన్ద విళవుక్కు కన్ఱు ఎఱిన్ద। కణ్ణపిరానుక్కెన్ పెణ్మై తోఱ్ఱేన్।
మునిన్దు ఇని ఎన్ శెయ్తీర్ అన్నైమీర్ గాళ్। మున్ని అవన్ వన్దు వీత్తిరున్ద।
కనిన్ద పొఴిల్ తిరుప్పేరైయిఱ్కే। కాలమ్బెఱ ఎన్నై కాట్టుమినే॥ 3587

6. కాలమ్బెర ఎన్నై కాట్టుమిన్గళ్। కాదల్ కడలిల్ మిక ప్పెరిదాల్।
నీలముకిల్వణ్ణత్తు ఎమ్ పెరుమాన్। నిఱ్కుంమున్నే వన్దెన్ కైక్కు మెయ్ దాన్।
ఞాలత్తు అవన్ వన్దు వీత్తిరున్ద। నాన్మఱై యాళరుమ్ వేళ్వి ఓవా।
కోల శన్నెఱ్కళ్ కవరివీశుమ్। కూడుపునల్ తిరుప్పేరైయిఱ్కే॥ 3588

7. పేర్ ఎయిల్ శూఴ్ కడల్ తెన్నిలఙ్గై। శెఱ్ఱపిరాన్ వన్దు వీత్తిరున్ద।
పేరైయిఱ్కేపుక్కు ఎన్నెఞ్జమ్నాడి। ప్పేర్త్తువర ఎజ్గుమ్ కాణమాట్టేన్।
ఆరై ఇని ఇజ్గు ఉడై యమ్తోఴి। ఎన్నెఞ్జమ్ కూవవల్లారుమిల్లై।
ఆరై ఇనికొణ్డు ఎన్ శాదిక్కిన్ఱదు। ఎన్నెఞ్జమ్ కణ్డదువే కణ్డేనే॥ 3589

8. కణ్డదువేకొణ్డు ఎల్లారుమ్ కూడి। క్కార్ కడల్ వణ్ణనోడు ఎన్ తిఱత్తు
క్కొణ్డు। అలర్ తూఱ్ఱిఱ్ఱదు ముదలాకొణ్డు। ఎన్ కాదల్ ఉరైక్కిల్ తోఴి।
మణ్డిణి ఞాలముమ్ ఏఴ్ కడలుమ్। నీళ్ విశుమ్బుమ్ కఴియ ప్పెరిదాల్।
తిణ్డిరై శూఴ్న్దు అవన్ వీత్తిరున్ద। తెన్ తిరుప్పేరైయిల్ శేర్వన్ శెన్ఱే॥ 3590

9. శేర్వన్ శెన్ఱు ఎన్నుడై తోఴిమీర్ గాళ్। అన్నైయర్గాళ్ ఎన్నైత్తేఱ్ఱవేణ్డా।
నీర్గళ్ ఉరైక్కిన్ఱదు ఎన్ ఇతఱ్కు। నెఞ్జమ్ నిఱైవుమెనక్కు ఇఙ్గిల్లై।
కార్వణ్ణన్ కార్క్కడల్ ఞాలముణ్డ। కణ్ణపిరాన్ వన్దు వీత్తిరున్ద।
ఏర్వళ ఒణ్ కఴనిప్పఴన। త్తెన్ తిరుప్పేరైయిల్ మానగరే॥ 3591

10. నగరముమ్ నాడుమ్ పిఱవుమ్తేర్ వేన్। నాణ్ ఎనక్కిల్లై ఎన్తోఴిమీర్ గాళ్।
శిగరమణి నెడుమాడ నీడు। తెన్ తిరుప్పేరైయిల్ వీత్తిరున్ద।
మకర నెడుజ్గుఴైక్కాదన్ మాయన్। నూఱ్ఱువరై। అన్ఱు మఙ్గనూఱ్ఱ।
నికరిల్ ముగిల్ వణ్ణన్ నేమియాన్। ఎన్నెఞ్జమ్ కవర్న్దు। ఎనైయూఴియానే॥ 3592

*11. ఊఴితో ఱూఴి ఉరువుమ్ పేరుమ్। శెయ్గైయుమ్ వేఱవన్ వైయమ్ కాక్కుమ్।
ఆఴి నీర్ వణ్ణనై అచ్చుదనై। అణి కురుకూర్ చ్చడకోపన్ శొన్న।
కేఴిల్ అన్దాది ఓర్ ఆయిరత్తుళ్। ఇవై తిరుప్పేరైయిల్ మేయపత్తుమ్।
ఆఴిఅమ్కైయనై ఏత్తవల్లార్ అవర్। అడిమైతిఱత్తు ఆఴియారే॥ 3593

అడివరవు:- వెళ్ళై, నాన్, శెజ్గని, ఇఴన్దు, మునిన్దు, కాలమ్, పేరెయిల్, కణ్డు, శేర్వన్, నకరమ్, ఊఴి, ఆఴి.

ఆఴ్వార్ తిరువడిగళే శరణమ్

★ ★ ★ ★ ★

# THIRUVAIMOZHI 7-3 VELLAI SURISANGU












## 7-3 AVATHARIKA


















## 7-3-PASURAM -1









## 21-4-2023

"కణ్ణులుమ్ పగలుమ్" తి.మొ.కి, "వెళ్ళైశురిశఙ్గు" తి.మొ.కి పరాఙ్కుశనాయిక స్థితిలో వ్యత్యాసమేమిటి?!
ఆశ్రితులకు సర్వేశ్వరుని చక్రాది ఆయుధాలు  ఎలా గోచరిస్తాయి?

తి.మొ.(7-3) వెళ్ళైశురిశఙ్గు అవతారిక: గత తి.మొ.లో తల్లి శ్రీరంగనాథుని తిరునామానుసంధానం చేసేసరికి పరాఙ్కుశనాయిక మోహపడిన స్థితి నుండి  కొంచెం స్థిమితపడి తెన్ తిరుప్పేరై దివ్యక్షేత్రంలోని మకరనెడుఙ్కుழైక్కాతన్ పెరుమాళ్ళను సేవించుకోవాలని ఆశపడగా,... తల్లి నాయికను వారించగా,... పరాఙ్కుశనాయిక తాను వెళ్ళాల్సిందేనని తల్లి మరియు చెలులతో చెప్పడాన్ని ఈ తి.మొ.లో అనుగ్రహించారు.
తి.మొ.(7-3-1) పాశురంలో "తెల్లని రంగు, సుడులతో కూడిన శంఖముతో పాటు చక్రమును ధరించిన పుణ్డరీకాక్షుడు నా మనస్సులో గరుడుని నడిపిస్తున్న విధమును మీరు ఎరుగరు, ఓ అమ్మలారా! (వాచామగోచరమైన ఆ స్వామి వైభవాన్ని) ఏమని చెప్పేది?! సుఖప్రవాహం (నిరతిశయానందం) కల ఆ స్వామి ఠీవిగా వేంచేసి ఉన్న స్థలము, వేదధ్వని, ఉత్సవ ధ్వని, బాలుర క్రీడాధ్వని ఎడతెగకుండా సాగే 'తెన్ తిరుప్పేరై' దివ్యదేశాన్ని నేను చేరుతాను" అంటూ అక్కడికి వెళ్ళకపోతే తన నిలువలేని స్థితిని తల్లి మరియు చెలులతో చెప్తున్నారు పరాఙ్కుశనాయిక.

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

**అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు**

**AVATHARIKA, PASURAM 1**



# THIRUVAIMOZHI 7-3 VELLAI SURISANGU











**సఖులారా తల్లులారా**
**ప్రక్క వీధి పడుచులారా**




**7-3-2**











**ఓ సఖీ**





**7-3-3**

ఆనాడు భరతుడు కైకేయి మాట వింటే కదా! ఈనాడు నాయిక తన తల్లి మాట వినుట!!!

తి.మొ.(7-3-2) పాశురంలో "పరిమళభరితమైన నల్లని కేశపాశం కల సఖులారా! తల్లులారా! ప్రక్కవీధి పడుచులారా! నేను ఈ ప్రత్యేకమైన (పరమాత్మయందే లగ్నమైన) మనసును నియంత్రించలేను, ఇది నా స్వాధీనంలో లేదు, రేయింబవళ్ళు వెళ్ళి తుమ్మెదలతో నిండిన పూదోటలచే, చల్లని జలప్రదేశాలచే చుట్టబడిన దక్షిణాన ఉన్న స్పృహణీయమైన తిరుప్పేరై దివ్యక్షేత్రంలో ఆదరంతో వేంచేసి ఉన్న పరమపదనాథుడు, మణివర్ణుడు, కృష్ణుడు అయిన స్వామియొక్క ఎర్రని పండువంటి తిరుఅధరముల యందు (నా మనసు) మగ్నమైనది" అంటున్నారు నాయిక.
తి.మొ.(7-3-3) పాశురంలో "ఓసఖీ! నా మనసు (సర్వేశ్వరుని) ఎర్రని పండువంటి తిరుఅధరముల యందు వశపడి, ఎర్రని తేజోవంతమైన పొడవైన కిరీటమునకు లోబడి, శంఖుచక్రాలను చూసి ఆనందించి, ఇతర విషయములను విడచి, తిరునేత్ర పద్మములయందే మగ్నమై, ప్రతిమాసము ప్రతిదినము అవిచ్ఛిన్నంగా సాగే ఉత్సవాలతో కూడిన తెన్ తిరుప్పేరైలో వేంచేసి ఉన్న మా ఉపకారకునికై సిగ్గును గుణపూర్తిని పోగొట్టుకున్నది" అంటూ తన ప్రాణసఖితో చెప్తున్నారు పరాఙ్ముశ నాయిక.



**22-4-2023**


తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**


# THIRUVAIMOZHI 7-3 VELLAI SURISANGU









7-3-4









SAMAVEDAM















7-3-5

అన్ని అవతారాలుండగా ఎందుకు శ్రీకృష్ణావతారమందే మనసు పారేసుకున్నారు పరాఙ్కుశ నాయిక?!!

తి.మొ.(7-3-4) పాశురంలో "పోగొట్టుకున్న నా సౌందర్యం కోసం వెళ్ళిన నా మనస్సుగారు కూడా అక్కడే (తిరుప్పేరై) ఉండిపోయారు! ఇకపై కష్టపడి ఎవరిని సహాయంగా చేసుకుని ఏమి చెప్తాను? తరంగితమైన సముద్రఘోష వలె అంతటా వర్ధిల్లుతున్న సామవేదఘోష వృద్ధిచెందే సుందరమైన తిరుప్పేరైలో వేంచేసి ఉన్న స్వామి ధ్వనించే శంఖాన్ని తన శ్రీహస్తమందు ధరించిన ఆ శంఖధారి యొక్క ఆశ్చర్యకర చేష్టితములలో మునిగిపోయాను. ఓ తల్లులారా! నన్ను కోపగించి ఏమి ప్రయోజనం?" అంటున్నారు నాయిక.

తి.మొ.(7-3-5) పాశురంలో "కోపంతో బండిని తన్ని (శకటాసుర సంహారం), మాయరాక్షసి స్తన్యాన్ని త్రాగి (పూతన సంహారం), మద్దివృక్షముల నడుమగా పోయి (యమళార్జున భంజన), పక్వఫలములు కల వెలగచెట్టు పైకి దూడను విసిరిన (కపిత్థాసుర - వత్సాసుర సంహారం) ఉపకారకుడైన శ్రీకృష్ణపరమాత్మకు వశపడి నా స్త్రీత్వాన్ని పోగొట్టుకున్నాను. ఓ తల్లులారా! ఇకపై (నిష్ప్రయోజనంగా) కోపించి ఏమి చేస్తారు? ముందే ఆ స్వామి వచ్చి వేంచేసిన పండ్లతోటలతో ఆవృతమైన తిరుప్పేరైకు వెంటనే నన్ను తీసుకువెళ్ళి (స్వామిని) దర్శింపచేయండి" అంటూ అర్థిస్తున్నారు పరాఙ్కుశ నాయిక.

## 23-4-2023

## PASURAM 4,5

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

PICS CREDIT

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# THIRUVAIMOZHI 7-3
# VELLAI SURISANGU




## 24-4-2023

## PASURAM 6,7,8

పరాఙ్కుశనాయికకు స్వామి పట్ల ప్రేమ ఎంత ఉంది??!

తి.మొ.(7-3-6) పాశురంలో "నీలమేఘవర్ణుడైన నా స్వామి ఎదుటనే వచ్చి నిలుచున్నాడు, కానీ చేతులకు అందడం లేదు, (అటువంటి ఆ సర్వేశ్వరుడు) ఈ భూమి మీదకు వచ్చి మన్నికగా (స్థిరంగా) వేంచేసి ఉన్నటువంటి... చతుర్వేదపండితులు నిరవధికంగా భగవదారాధన చేసేటువంటి.... అందమైన ఎర్రధాన్యపుచేలు చామరము వలె విసురుతూ ఉండే విధంగా తీర్థం చేరి ఉన్న దివ్యక్షేత్రమైన తిరుప్పేరైకు శీఘ్రంగా (తీసుకువెళ్ళి) నాకు (ఆ స్వామిని) దర్శింపచేయండి, నాలో ప్రేమ (ఆశ, ఆర్తి, త్వర) సముద్రం కంటే ఎక్కువగా ఉంది" అంటూ పరమాత్మ పట్ల తమలో పెరిగిపోతున్న ప్రావణ్యాన్ని తెలుపుతూ తల్లిని త్వరపెడుతున్నారు పరాఙ్కుశ నాయిక.


తి.మొ.(7-3-7) పాశురంలో "పెద్ద ప్రాకారములచే చుట్టబడినది, సముద్రపరివేష్టితమైనది అయిన అందమైన లంకాపురిని నశింపచేసిన ఉపకారకుడైన శ్రీరామచంద్రస్వామి వచ్చి వేంచేసిన తిరుప్పేరైకే ప్రవేశించిన నా మనసు... (ఆ స్వామిని) వెతికి తిరిగి వచ్చునట్లు ఎక్కడా కనిపించట్లేదు... ఓ సఖీ! ఇకపై ఇక్కడ ఎవరూ సహాయం చేసేవారూ లేరు, నా మనసును పిలుచుకొచ్చేవారూ లేరు, ఇకమీదట నేను ఇంకేమి (పురుషార్థం) సాధించాలి?! (కనుక) నా మనసు చూసినదానినే చూస్తాను" అనుట ద్వారా మనసు వెళ్ళిన ఆ మకరనెడుఙ్కుழైక్కాదన్ వద్దకే తాను కూడా వెళ్తాను అని చెప్తున్నారు నాయిక.










## 7-3-7














## 7-3-8











తి.మొ.(7-3-8) పాశురంలో "ఓ సఖీ! కనబడుతున్న దానినే (స్వామికి నమస్కారాదులు చేస్తున్న నన్ను) చూసి, మీరు అందరూ కలిసి ఆ నల్లని సముద్రవర్ణునితో నేను చేరిన తీరును పట్టుకుని.. మీరంతా చెప్పిన మాటల వలన, నాలోని ఆశ... దట్టమైన మట్టితో కూడిన భూమినీ, సప్తసాగరములను, విశాలమైన ఆకాశమును కూడా మించిపోయిన విధంగా పెరిగిపోయింది! (కాబట్టి) నిర్మలమైన (తిరుతామ్రపర్ణి) అలలతో చుట్టబడి ఆ స్వామి వేంచేసి ఉన్న అందమైన తిరుప్పేరై దివ్యక్షేత్రానికి వెళ్ళి చే(తీ)రుతాను!" అంటూ ఖచ్చితంగా చెప్పేస్తున్నారు పరాఙ్కుశ నాయిక.


**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**


# THIRUVAIMOZHI 7-3 VELLAI SURISANGU














## 7-3-9






## 7-3-10



మకర నెడుంకుళైకథార్ - ఫైల్ పిక్చర్ కర్టసీ thhrce.org





26-4-2023





ఈ పాశురాలు విన్నవారికి కలిగే ఫలమేమిటి?

తి.మొ.(7-3-9) పాశురంలో "ఓ నా సఖియలారా! ఓ తల్లులారా! నాకేమీ ధైర్యం చెప్పవద్దు, నేనున్న ఈ అవస్థలో మీరు నాకు ఏమి చెప్తారు? (ఎందుకంటే మీ మాట వినడానికి) నా మనసు, నా విధేయత కూడా ఇక్కడ లేవు. శ్యామవర్ణుడు, నల్లని సముద్రంచే చుట్టబడిన భూమిని ఆరగించినవాడు, ఉపకారకుడు అయిన శ్రీకృష్ణపరమాత్మ వచ్చి వేంచేసిన ఉన్న,
అందమైన పొలాలను కొలనులను కలిగిన తిరుప్పేరై అనే మహానగరానికి నేను వెళ్ళే తీరుతాను" అంటూ ఇకపై వారు వారించినా అది నిష్ప్రయోజనమే అంటున్నారు నాయిక.
తి.మొ.(7-3-10) పాశురంలో "ఓ నా సఖులారా! పర్వతశిఖరముల వంటి ఎత్తైన మణిమయమైన భవనాలతో కూడిన గొప్పదైన అందమైన తిరుప్పేరైలో వేంచేసిన మకరాకారమై దీర్ఘమైన కర్ణాభరణములు కలవాడు (మకరనెడుఙ్కుழై క్కాదన్), ఆశ్చర్యకర చేష్టితములు చేసేవాడు (మాయన్), ఆనాడు (కురుక్షేత్రయుద్ధంమందు) నూరుగురు (దుర్యోధనాదులు) నశించువిధంగా సంకల్పం చేసినవాడు, సాటిలేని నీలమేఘవర్ణుడు (నికరిల్ ముగిల్వణ్ణన్), చక్రధారి, నా మనసుని దోచినవాడు, ఎన్నో యుగాలవాడు అయిన ఆ స్వామికోసం నగరము, దేశము, మిగిలిన గ్రామాలలో (అంతటా ఆ సర్వేశ్వరుని) సిగ్గు లేకుండా వెతుకుతాను" అంటూ స్పష్టం చేస్తున్నారు పరాఙ్కుశనాయిక.

## PASURAM 9,10



తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

# THIRUVAIMOZHI 7-3 VELLAI SURISANGU







**ఆశ్చర్యకరమైన చేష్టితములు**
**7-3-11**






తి.మొ.(7-3-11) పాశురంలో "యుగయుగాలలో అనేక రూపాలను తిరునామాలను చేష్టితములను వేరువేరుగా కలవాడు, భూమిని రక్షించినవాడు, సముద్రజలవర్ణుడు, అచ్యుతుడు అయిన స్వామి విషయంగా (భూమికి) అలంకారమైన ఆళ్వార్ తిరునగరికి నిర్వాహకులైన శ్రీమత్ శఠకోపమునులు సాయించిన సాటిలేని అన్దాది అయిన విలక్షణమైన వేయిపాశురాలలో తిరుప్పేరై విషయంగా అనుగ్రహించిన ఈ పది పాశురాలతో అందమైన ఆ చక్రధారిని స్తుతించేవారు... ఆ సర్వేశ్వరుని కైంకర్యంలో సుదర్శనాళ్వార్ల వలె (మిక్కిలి ప్రీతి కలవారై) ఉందురు" అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.



**26-4-2023**

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**





యతిరాజనాథవల్లి గోష్ఠి
7-4
ఆழிయెழ
7-4
ఆழிయెழ


# BOMMALA NALAYIRAM





## 7-4 AZHIYEZHA




## DASOHAM

తాత్పర్యం అందించిన పద్మజ
గారికి దాసోహం



PICS CREDIT
ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR



## తిరువాయి మొజి* 7 వ పత్తు - 4. ఆజి* ఎజ* (3594- 3604)

*1. ఆజి ఎజ* । శంగుం విల్లుమెజ* । తిశై
వాజి* ఎజ* । తండుం వాళు మెజ* ॥ అండం
మోజై* ఎజ* । ముడిపాద మెజ* । అప్పన్
ఊజి* ఎజ* । ఉలగం కొండ వారే ॥ (2) 3594

2. ఆరు మలైక్కు । ఎదిరిం దోడు మొలి । అర
ఊరు శులాయ్ । మలై తేయక్కుం ఒలి ॥ కడల్
మారు శుజం*దు । అజై* క్కిన్ర ఒలి । అప్పన్
శారుపడ । అముదం కొండ నా౯్రే ॥
3. నా౯్రిల । ఏజ్* మణ్ణుం తానత్తవే । పిన్నుం
నా౯్రిల । ఏజ్* మలై తానత్తవే ॥ పిన్నుం
నా౯్రిల । ఏజ్* కడల్ తానత్తవే । అప్పన్
ఊ౯్రి ఇడందు । ఎయిర్రి౯్ల్ కొండనాళే ॥
4. నాళుమెజ* । నిలనీరు మెజ* । విణ్ణుం
కోళుమెజ* । ఎరికాలు మెజ* ॥ మలై
తాళు మెజ* । శుడర్ తాను మెజ* ।
అప్పన్ ఊజి* ఎజ* । ఉలగం ఉండ ఊణే ॥
5. ఊణుదై మల్లర్ । తదరంద ఒలి । మన్నర్
ఆణుదై శేనై । నడుంగుం ఒలి ॥ విణ్ణుళ్
ఏణ్ ఉడై తేవర్ । వెళిప్పట్ట ఒలి । అప్పన్
కాణుదై బారతం । కై అరై పోజ్* తే ॥
6. పోజ్* తు మెలింద । పున్ శక్కరిల్ । వాన్తిశై
శూజు* మెజుం*దు । ఉదిరప్పునలా ॥ మలై
కీజ్* తు పిళంద । శింగ మొత్తదాల్ । అప్పన్
ఆజ్* తుయర్ శెయిదు । అశురరై క్కొల్లుమారే ॥
7. మారునిరైత్తు । ఇరైక్కుం శరంగళ్ । ఇన
నూరు పిణం । మలై పోల్ పురళ ॥ క్కడల్
ఆరు మడుత్తు । ఉదిరప్పునలా । అప్పన్
నీరు పడ । ఇలంగై శెర్ర౯ నేరే ॥
8. నేర్ శరిందాన్ । కొడి క్కోజి* కొండాన్ । పిన్నుం
నేర్ శరిందాన్ । ఎరియు మనలోన్ ॥ పిన్నుం
నేర్ శరిందాన్ । ముక్కణ్ మూర్తి కండీర్ । అప్పన్
నేర్ శరి వాణన్ । తిండోళ్ కొండ అన్రే ॥

9. అన్రు మణ్ణు నీరెరికాల్ । విణ్మలై ముదల్ ।
అన్రు శుడర్ । ఇరండుం పిరవుం ॥ పిన్నుం
అన్రు । మజై* ఉయిర్ తేవు మర్రు౯ం । అప్పన్
అన్రు ముదల్ । ఉలగం శెయితదుమే ॥
10. మేయ్ నిరై కీజ్* పుగ । మాపురళ । శునై
వాయ్ నిరై నీర్ । పిళిరి శొరియ ॥ ఇనం
ఆనిరై పాడి । అంగే ఒడుంగ । అప్పన్
తీమజై* కాత్తు । కున్ర మెడుత్తానే ॥
*11. కున్ర మెడుత్త పిరాన్ । అడియా రొడుం ।
ఒన్రి నిన్ర । శడగోపన్ ఉరై శెయల్ ॥
నన్రి పునైం ద । ఓర్ ఆయిరత్తుళ్ ఇవై ।
వెన్రి తరుం పత్తుం । మేవి కర్పార్క్కే ॥ (2) 3604

# THIRUVAIMOZHI 7-4 AZHIYEZHA











## 7-4 AVATHARIKA


అనుకున్న పనిలో విజయం సాధించాలా?!
అనారోగ్యంతో బాధపడుతున్నారా?!
పరిపూర్ణ ఆరోగ్యం కావలన్నా,
విద్య-వ్యాపారం-వివాహాది శుభకార్యాలలో విఘ్నాలు తొలగి విజయం
చేకూరి తద్వారా ఫలితం లభించాలన్నా... ఈ పాశురాలు వినండి!







## 7-4-1












అనుకున్న పనిలో విజయం సాధించాలా?!
అనారోగ్యంతో బాధపడుతున్నారా?!
పరిపూర్ణ ఆరోగ్యం కావలన్నా,
విద్య-వ్యాపారం-వివాహాది శుభకార్యాలలో విఘ్నాలు తొలగి విజయం
చేకూరి తద్వారా ఫలితం లభించాలన్నా... ఈ పాశురాలు వినండి!

తి.మొ.(7-4) ఆఝియెఝ అవతారిక: "స్వామి నమ్మాళ్వార్లు పరాఙ్కుశ నాయికగా పరమాత్మ విశ్లేష దుఃఖాన్ని తట్టుకోలేకపోతుంటే, వారిని స్థిమితపరుచుటకు సర్వేశ్వరుడు తన విజయపరంపరలను చూపించిగా, ఆళ్వార్లు తృప్తులయి మనకు ఆ స్వామి వైభవాలన్నీ ఈ తి.మొ.లో అనుగ్రహించారు.

తి.మొ.(7-4-1) పాశురంలో "చక్రము (సుదర్శనాళ్వాన్) వృద్ధి పొందగా, శంఖము (పాఞ్చజన్యము) విల్లు (శార్ఙ్గము) వృద్ధి చెందగా, దిక్కులంతా మఙ్గళాశాసన ధ్వని పెల్లుబికగా, గద (కౌమోదకి) ఖడ్గం (నన్దకము) విజృంభించగా, అండభిత్తి (పగిలి) ఆవరణజలం లోపలికి ప్రవేశించే విధం కిరీటము తిరువడిగళ్ళు పెరిగినట్లుగా, మంచి కాలము కలిగే విధంగా సర్వేశ్వరుడు లోకాలను స్వీకరించిన తీరు ఏమాశ్చర్యము!" అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

## 27-4-2023

తాత్పర్యం అందించిన పద్మజ గారికి
దాసోహం

**AVATHARIKA, PASURAM 1**

**ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR**




# THIRUVAIMOZHI 7-4 AZHIYEZHA




7-4-2













ఈ క్రిందివే సప్త ద్వీపాలు :

- జంబూద్వీపం
- ప్లక్షద్వీపం
- శాల్మలీద్వీపం
- కుశద్వీపం
- క్రౌంచద్వీపం
- శాకద్వీపం
- పుష్కరద్వీపం






7-4-3

అనుకున్న పనిలో విజయం సాధించాలా?!
అనారోగ్యంతో బాధపడుతున్నారా?!
పరిపూర్ణ ఆరోగ్యం కావలన్నా,
విద్య-వ్యాపారం-వివాహాది శుభకార్యాలలో విఘ్నాలు తొలగి విజయం చేకూరి తద్వారా ఫలితం లభించాలన్నా... ఈ పాశురాలు వినండి!

తి.మొ.(7-4-2) పాశురంలో "సర్వేశ్వరుడు (దేవతలకు) మహోత్సాహవ కలిగేలా అమృతము తీసిననాడు (క్షీరసాగర మథన సమయమందు)నదులు కొండల వైపు ఎదురెళ్ళి పరుగెడుతున్న శబ్దము వాసుకి అనే సర్పం యొక్క శరీరం మంధర పర్వతానికి రాపిడి అయిన ధ్వని, సముద్రము సవ్యాపసవ్యాలుగా తిరుగుతూ ఘోషించే శబ్దము వెలువడుతున్నాయి" అంటూ క్షీరసాగమథన వైచిత్రిని అనుగ్రహిస్తున్నా ఆళ్వార్లు.
తి.మొ.(7-4-3) పాశురంలో "పరమాత్మ వరహావతారంలో (భూమిని అండభిత్తి నుండి) పెళ్ళగించి విడదీసి తన దంతములపై ఉంచుకున్నప్పుడు సప్త ద్వీపాలతో కూడిన భూమి చలించకుండా తన స్వస్థానమందే ఉన్నది మరియు సప్తకుల పర్వతములు కదలకుండా ఉన్నచోటే ఉన్నాయి ఇంకనూ సప్తసముద్రాలు కూడా తమతమ స్థానా యందే ఉన్నాయి" మహావరాహ వృత్తాంతాన్ని అనుసంధిస్తున్నారు స్వా నమ్మాళ్వార్లు.

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం


## PASURAM 2,3


## 28-4-2023

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

# THIRUVAIMOZHI 7-4 AZHIYEZHA









7-4-4






VATAPATRASAI



DEVATHALU














7-4-5



MALLURU






**28-4-2023** తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం


తి.మొ.(7-4-4) పాశురంలో "(ప్రళయ సమయంలో) కాలము, భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం (పంచభూతములు), సూర్యచంద్రాది గ్రహములు, ప్రకాశవంతమైన నక్షత్రాలు, పర్వతాలు సమూలంగా నశించునట్లు పరాత్పరుని ఆస్వాదన ధ్వని వ్యాపించే విధంగా లోకాలను ఆరగించిన తీరు ఆశ్చర్యము" అంటున్నారు ఆళ్వార్లు.


తి.మొ.(7-4-5) పాశురంలో "శ్రీకృష్ణ పరమాత్మ దర్శనీయమైన మహాభారత యుద్ధాన్ని ఆరంభించిన సమయంలో... (చెడు)ఆహారం తీసుకునే మల్లురు చూర్ణమైన అయిన ధ్వని, రాజుల పౌరుషం కల (భీష్మద్రోణాదుల) సేనలో ఉన్నవారు వణికే శబ్దము, ఆకాశమందు గొప్పవారుగా ఉండే దేవతలు (కురుక్షేత్రయుద్ధము చూసేందుకు) బయలు దేరిన శబ్దము వినిపిస్తాయి" అంటూ మహాభారత సమర వృత్తాంతాన్ని తెలుపుతున్నారు ఆళ్వార్లు.

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI**
**GUNTUR** **PASURAM 4,5**

# THIRUVAIMOZHI 7-4 AZHIYEZHA







## 7-4-6

ADIYEN
NAMBURU SIRISHA
RAMANUJA DASI
GUNTUR






## 7-4-7

ADIYEN
NAMBURU SIRISHA
RAMANUJA DASI
GUNTUR




Banasura



## 7-4-8



ADIYEN
NAMBURU SIRISHA
RAMANUJA DASI
GUNTUR

## 29-4-2023

## PASURAM 6,7,8

దేవతాంతరములను ఆశ్రయిస్తే ఏమవుతుంది?
ఎన్ని నదులలో నీరు వచ్చి చేరినా నిండని సముద్రం దేనితో నిండింది?

తి.మొ.(7-4-6) పాశురంలో "సర్వేశ్వరుడు (శత్రువులకు) గొప్పదుఃఖాన్ని కలుగచేసి అసురులను సంహరించిన విధము... పొద్దుపోయిన సంధ్యాకాలమందు ఆకాశమంతా అన్ని దిక్కులలోనూ వ్యాపించి (పైకెగసి) రక్తం ప్రవాహంగా అయ్యేవిధంగా, తన క్రిందనున్న పర్వతాన్ని (హిరణ్యకశిపుడ్ని) చీల్చి బద్దలు చేసిన సింహము వలె (నరసింహావతారంలో) అత్యాశ్చర్యకరమైనది" అంటూ హిరణ్యకశిపుని వధను వర్ణిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-4-7) పాశురంలో "ఎదురుపడి ఒకదానికొకటి ఒరుసుకుని శబ్దం చేస్తున్న బాణాలచేత నూరునూర్లుగా (అనేకంగా) శవాలు పర్వతాల వలె దొర్లునట్లు, రక్తప్రవాహంతో సముద్రాలు నిండి నదులయందు ప్రవహింప చేయునట్లు శ్రీరామచంద్రప్రభువు లంకను భస్మమయ్యేలా నశింప చేసిన ధర్మయుద్ధమే" అంటూ శ్రీరామవిజయాన్ని తెలిపారు ఆళ్వార్లు.
తి.మొ.(7-4-8) పాశురంలో "శ్రీకృష్ణపరమాత్మ ప్రధానుడైన బాణాసురుని బలిష్ఠమైన భుజములను ఛేదించినపుడు.. నెమలిని ధ్వజమునందు కల కుమారస్వామి ప్రారంభంలోనే ఓడిపోయాడు మరియు జ్వలించే అగ్ని ఆరంభంలోనే పరాజితుడయ్యాడు ఇంకా ముక్కంటి రుద్రుడు కూడా వెనుతిరిగాడు కదా!" అంటూ బాణాసురుడ్ని జయించిన వృత్తాంతాన్ని కీర్తిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

# THIRUVAIMOZHI 7-4. AZHIYEZHA











## 7-4-9




















## 7-4-10













**AZHIYEZHA**
**7-4-11**

ఈ పాశురాలు సేవిస్తే ఫలితమేమిటి?

తి.మొ.(7-4-9) పాశురంలో "ఆనాడు (సృష్టి సమయమందు) భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము (పఞ్చభూతములు-కారణములు), పర్వతములు ఇత్యాది (కార్యములు), తేజోవంతమైన సూర్యచంద్రులు, నక్షత్రాదులు మరియు వర్షమును, ప్రాణులను, దేవతలను, మిగిలినవాటన్నిటినీ, లోకములను సర్వేశ్వరుడు సృష్టించాడు" అంటూ సర్వేశ్వరుని సృష్టికార్యాన్ని వర్ణిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-4-10) పాశురంలో "(అడవిలో) మేస్తున్న గోవులు (గోవర్ధనగిరి)క్రిందకు చేరేలా, మృగాలు దొర్లిపడేలా, మడుగులలో నిండుగా ఉన్న నీరు శబ్దిస్తూ జారిపడేలా, ఆలమందలు, గోకులము అక్కడే ఒదిగేలా శ్రీకృష్ణపరమాత్మ క్రూరమైన వర్షాన్ని అడ్డి రక్షించుటకై గోవర్ధనగిరోద్ధరణ చేసాడు" అని సాయిస్తున్నారు.
తి.మొ.(7-4-11) పాశురంలో "గోవర్ధనగిరోద్ధరణ చేసిన ఉపకారకుని యొక్క భక్తులతో కూడి ఉన్న శ్రీమత్ శఠకోపమునుల వాగ్రూపమై భగవద్గుణసంపన్నమైన వెయ్యి పాశురములలో ఈ పది పాశురములు ఆదరంతో సేవించినవారికి విజయమునిచ్చును" అంటూ ఫలశ్రుతిని తెలియచేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

**30-4-2023**

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

**PASURAM 9,10,11**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



యతిరాజనాథవల్లి గోష్ఠి
7-5
కఱ్వార్
7-5
కఱ్వార్




# BOMMALA NALAYIRAM



## 7-5 KARPAR




DASOHAM



తాత్పర్యం అందించిన
పద్మజ గారికి దాసోహం



PIC'S CREDIT

ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

*1. కర్పారి రామ పిరానై అల్లాల్ । మర్టుం కర్పరో ।
పుర్పా ముదలా । పుల్లెరుం బాది ఒన్రినియే ॥
నర్పాల్ అయోద్దియిల్ వాజుం* । శరా శరం ముర్ట్రవుం ।
నర్పాలుక్కు ఉయిత్తనన్ । నాన్ ముగనార్ పెర్ట్ర నాట్టుళే ॥ (2) 3605
2. నాట్టిల్ పిరంద వర్ । నారణర్కు ఆళన్రి ఆవరో ।
నాట్టిల్ పిరందు । పడాదన పట్టు మనిశర్ క్కా ॥
నాట్టై నలియుం అరక్క రై । నాడి తడిం దిట్టు ।
నాట్టై అళిత్తు ఉయ్య చ్చెయిదు । నడందమై కేట్టుమే ॥
3. కేట్పార్ గళ్ కేశవన్ కీర్తి యల్లాల్ । మర్టుం కేట్పరో ।
కేట్పార్ శెవి శుడు । కీజ్* మై వశవు గళే వైయుం ॥
శేట్పార్ పజం* పగైవన్ । శిశుపాలన్ । తిరువడి
తాట్పాల్ అడైంద । తన్మై అరివారై అరిందుమే ॥
4. తన్మై అరిపవర్ । తామవర్కు ఆళన్రి యావరో ।
పన్మై ప్పడర్ పొరుళ్ । ఆదుమిల్ పాజ్* నెడుం కాలత్తు ॥
నన్మై ప్పునల్ పణ్ణి । నాన్ముగనై ప్పణ్ణి । తన్నుళ్ళే
తొన్మై మయక్కియ తోర్ట్రియ । శూజ*ల్ గళ్ శిందిత్తే ॥

5. శూజ*ల్ గళ్ శిందిక్కిల్ । మాయన్ కజ*లన్రి శూజ్* వరో ।
ఆజ* ప్పెరుం పునల్ తన్నుళ్ । అజుం*దియ ఞాలత్తై॥
తాజ* ప్పడామల్ । తన్పా లొరు కోట్టిడై త్తాన్ కొండ ।
కేజ*ల్ తిరుఉరు వాయిర్టు । కేట్టుం ఉణ రుందుమే ॥
6. కేట్టుం ఉణ రందవర్ । కేశవర్కు ఆళన్రి యావరో ।
వాట్టమిలా వణ్ గై । మావలి వాదిక్క వాదిప్పుండు ॥
ఈట్టం గొళ్ తేవర్ గళ్ । శెన్రి రందార్కు ఇడర్ నీక్కియ ।
కోట్టం కై వామన నాయ్ । శెయిద కూత్తుక్కళ్ కండుమే ॥
7. కండుం తెళిందుం కర్ట్రార్ । కణ్ణర్కు ఆళన్రి యావరో ।
వండు ఉణ్ మలర్ తొంగళ్ । మార్కండేయ నుక్కు వాజు*నాళ్ ॥
ఇండై శడై ముడి । ఈశన్ ఉడన్ కొండు ఉశా చ్చెల్ల ।
కొండంగు తన్నొడుం కొండు । ఉడన్ శెన్రదు ఉణ రుందుమే ॥
8. శెల్ల ఉణ రందవర్ । శెల్వన్ తన్ శీరన్రి కర్పరో ।
ఎల్లై ఇలాద । పెరుం తవత్తాల్ । పల శెయ్ మిరై ॥
అల్లల్ అమరరై శెయ్యుం । ఇరణియ నాగత్తై ।
మల్లల్ అరి యురువాయ్ । శెయిద మాయం అరిందుమే ॥
9. మాయం అరిబవర్ । మాయ వర్కు ఆళన్రి యావరో ।
తాయుం శెరుం ఒరు నూర్టువర్ మంగ । ఓర్ ఐవర్కాయ్ ॥
తేశ మరియ ఓర్ శారది యాయ్ శెన్రు । సేనై యై
నాశం శెయిదిట్టు । నడంద నల్ వార్తై । అరిందుమే ॥
*10. వార్తై అరిబవర్ । మాయవర్కు ఆళన్రి యావరో ।
పోర్త పిరప్పొడు నోయొడు మూప్పొడు । ఇరప్పు ఇవై
పేర్తు ॥ ప్పెరుం తున్బం వేరర నీక్కి । తన్ తాళిన్ కీజ్*
శేర్తు । అవన్ శెయ్యుం శేమత్తై ఎణ్ణి । తెళివుర్టే ॥ (2)
*11. తెళివుర్టు వీవిన్రి నిన్ర వర్కు । ఇన్బం కది శెయ్యుం ।
తెళివుర్ట కణ్ణనై । తెన్ కురుగూర్ శడగోపన్ శొల్ ॥
తెళివుర్ట ఆయిరత్తుళ్ । ఇవై పత్తుం వల్లా రవర్ ।
తెళివుర్ట శిందైయర్ । పామరు మూ ఉలగత్తుళ్ళే ॥ (2) 3615

# THIRUVAIMOZHI 7-5 KARPAR







## 30-4-2023 AVATHARIKA PASURAM,1

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

అయోధ్యారాముని వైభవం విందామా!

తి.మొ.(7-5) కఱ్పార్ అవతారిక: "సమస్త కల్యాణగుణ పరిపూర్ణుమైన రామకృష్ణాది అవతారాలుండగా చేతనులు దేవతాంతరములను ఆశ్రయించి చెడిపోతున్నారే అని ఆశ్చర్యపడి, స్వామి నమ్మాళ్వార్లు ఆ సర్వేశ్వరుని గుణములను అనుభవిస్తున్నారు."


తి.మొ.(7-5-1) పాశురంలో "గడ్డిపరక మొదలు అల్పమైన చీమలు మొదలైనవి... ఇతర సాధనములు ఏ ఒక్కటీ (సాధనాంతరములు) లేనివి... విలక్షణమైన అయోధ్యలోని సుఖించే సకల చరాచరములను.. చతుర్ముఖ బ్రహ్మ సృష్టించిన భూలోకమునుండి అత్యున్నతమైన పరమపదమునకు చేర్చినవానిని (అటువంటి రామగుణాలను) అనుసంధించేవారు శ్రీరామచంద్రమూర్తిని తప్ప వేరొకటి అభ్యసిస్తారా(ఆశ్రయిస్తారా?!)" అంటూ ఆశ్చర్యపోతున్నారు ఆళ్వార్లు.

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR




# THIRUVAIMOZHI 7-6 KARPAR








7-5-2






7-5-3





నిందించిన శిశుపాలునికి మోక్షం వచ్చిందని మనం కూడా నిందిస్తే ఏమవుతుంది?!!!
అసలు శిశుపాలునికి మోక్షం వచ్చిందా?!

తి.మొ.(7-5-2) పాశురంలో "ఈ భూమిమీద జన్మించి, పడరాని పాట్లు పడి, మనుష్యుల కోసం లోకకంటకులైన రాక్షసులను వారున్నచోటికే (వెదకి) వెళ్ళి సంహరించి, లోకాన్ని అనుగ్రహించి, ఉజ్జీవింపచేసి, పరమపదమునకు వేంచేసిన (శ్రీరామ)వృత్తాంతామును విని కూడా... లీలావిభుతియైన ఈ లోకంలో పుట్టినవారు శ్రీమన్నారాయణునికి దాసులు కాక మరొకరికి దాసులగుదురా?!" అంటూ రామవైభవాన్ని అనుగ్రహించారు ఆళ్వార్లు.
తి.మొ.(7-5-3) పాశురంలో "వినేవారి చెవులు నశించి పోయేలా నీచమైన నిందలు పలికేవాడు, చిరకాలంగా ప్రాచీనమైన ద్వేషం కలవాడైన శిశుపాలుడు శ్రీకృష్ణస్వామి శ్రీపాదపద్మముల చెంతకు చేరిన వైభవాన్ని తెలుసుకుని కూడా (తమ ఉజ్జీవనోపాయాన్ని) వినేవారు కేశవుని కీర్తి తప్ప మరొక దానిని ఆలకిస్తారా?!" అంటూ కణ్ణపిరాన్ యొక్క పరమమైన కృపను అనుసంధిస్తున్నారు ఆళ్వార్లు.

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

1-5-2023

PASURAM 2,3

PIC'S CREDIT

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR


# THIRUVAIMOZHI 7-5 KARPAR







## 7-5-4,5,6

VATAPATRASAI,VARAHA
VAMANA AVATAR





## PASURAM 4,5,6 2-5-2023

కృష్ణావతారాన్ని కూడా మించినది ఏది?
సృష్టి చేయడం కన్నా గొప్ప విషయం ఉంటుందా!?

తి.మొ.(7-5-4) పాశురంలో "అనేక ఆకారములుగా ఉండే వస్తువులు (చేతనాచేతనములు) ఏవీ లేని శూన్యమైన గొప్ప ప్రళయసమయంలో మంచి జలమును సృష్టించి, చతుర్ముఖుని సృజించి, మునుపు సర్వేశ్వరుడు తన లోపల ఉంచుకున్న సమస్త పదార్థాలను మరల బయల్పరచిన ఉపాయములను తలచుకుని... తత్త్వం తెలిసినవారు ఆ స్వామికి దాసులు కాకుండా ఉండగలరా!?" అంటూ సర్వేశ్వరుని సృష్టికార్యన్ని తలచి విస్మయమౌతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-5-5) పాశురంలో "అగాధమైన విశాలమైన మహా(ప్రళయ)జలముల యందు మునిగి ఉన్న (అండభిత్తిలో కూరుకుని ఉన్న) భూమిని కరిగిపోకుండా, తనయొక్క ఒక దంతము పైన ఎత్తుకుని వచ్చిన అందమైన (శ్వేత) వరాహావతారమెత్తిన విధమును విని మననం చేసినవారు... (ఆత్మోజ్జీవన) ఉపాయాలు ఆలోచిస్తే ఆశ్చర్యచేష్టితుడైన శ్రియఃపతి శ్రీపాదారవిందములను తప్ప వేరొకటి ఆశ్రయిస్తారా!?" అంటూ మహావరాహుని భూమ్యోద్ధరణ వైభవాన్ని స్తుతిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-5-6) పాశురంలో "ఎడతెగని ఔదార్యము కల హస్తమున్న బలిచక్రవర్తి బాధించగా బాధపడి, గుంపులుగా చేరి ప్రార్థించిన దేవతలకు దుఃఖము పోగొట్టినవాడు, అమరిఉన్న అందమైన శ్రీహస్తములు కలవాడైన వామనుడు చేసిన విలాసములను చూసి... విని మననము చేసినవారు కేశవుని తప్ప వేరొకరికి దాసులగుదురా!?" అంటూ వామనవృత్తాంతాన్ని కొనియాడుతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.


తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA
DASI GUNTUR

# THIRUVAIMOZHI 7-5 KARPAR



7-5- 7,8,9















భాగవతులందరికీ అఌ్గియశింగర్ (నరసింహస్వామి) దివ్య తిరునక్షత్ర మహోత్సవ శుభాకాంక్షలు... మరి వారి వైభవాన్ని తెలిపే పాశురం విందామా!

తి.మొ.(7-5-7) పాశురంలో "తుమ్మెదలు మధుపానం చేస్తున్న పూమాల ధరించిన మార్కండేయునికి ఆయుష్షు కొరకు ఆతనిని.. మాలను జటలను కిరీటమును ధరించిన  రుద్రుడు వెంటతీసుకుని (భగవద్గుణములను) చెప్తూ (శ్రియఃపతి వద్దకు) వెళ్ళగా, ఆ స్థితిలో (మార్కండేయుని) స్వీకరించి తనతో చేర్చుకుని ఎడబాయకుండా ఉన్న విషయాన్ని (పురాణాదుల ద్వారా) తెలుసుకుని, చూసి, మననము చేసి, చదివినవారు... శ్రీకృష్ణ పరమాత్మకు దాసులు కాకుండా ఉంటారా!?" అంటూ దేవతాంతరాలను ఆశ్రయించిన వారిని కూడా అనుగ్రహించే పరమాత్మ యొక్క సౌలభ్యాన్ని కొనియాడుతున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(7-5-8) పాశురంలో "ఎడతెగని తపస్సు చేత పలువిధములగా దేవతలకు బాధలను దుఃఖములను కలుగ చేస్తున్న హిరణ్యాసురుని శరీరాన్ని గొప్ప నరసింహరూపియై నశింప చేసిన ఆశ్చర్య చేష్టితములను తెలుసుకుని (పరమపదానికి) చేరి ఉజ్జీవించాలి అని కోరుకునేవారు శ్రీమంతుడైన నరసింహస్వామి కళ్యాణగుణములను తప్ప వేరొకటి నేర్చెదరా!?" అంటున్నారు ఆళ్వార్లు.

తాత్పర్యం అందించిన
పద్మజ గారికి
దాసోహం


**PASURAM 7,8,9**

**ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR**


**4-5-2023**

తి.మొ.(7-5-9) పాశురంలో "దాయభాగం చెడగొట్టిన ఒక నూరుగురు (కౌరవులు) నశించేలా ఒక ఐదుగురికై (పఞ్చపాండవులకై) దేశమంతా తెలిసేలా సాటిలేని సారథి అయి (యుద్ధానికి) వెళ్ళి శత్రుసేనలను నశింపచేసి పరమపదమునకు వేంచేసిన గొప్ప వార్తను తెలుసుకొని కూడా (సర్వేశ్వరుని ఆశ్రితపారతంత్ర్యమనే) ఆశ్చర్య చేష్టితములను ఎరిగినవారు ఆశ్రితసులభుడైన కణ్ణపిరాన్ కి దాసులు కాకుండా ఉంటారా?" అంటూ పార్థసారథి వైభవాన్ని అనుగ్రహిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.


# THIRUVAIMOZHI 7-5 KARPAR







7-5-10










CHARAMA SLOKAM










7-5-11

మహాభారతంలోని అసలైన, ముఖ్యమైన వార్త ఏమిటి?!
ఈ పాశురాలు విన్నవారికి ఏమి లభిస్తుంది?!!
అసలైన జ్ఞానమేమిటి?!!!

తి.మొ.(7-5-10) పాశురంలో "ఆత్మను బాధించే జన్మముతోను, వ్యాధితోను, వార్ధక్యముతోను కూడిన మరణమును నశింప చేసి, కైవల్యమనే గొప్పదుఃఖాన్ని సమూలంగా నశించేలా పోగొట్టి, తన దివ్యశ్రీపాదపద్మముల క్రింద చేర్చుకునే ఆ స్వామి చేసే క్షేమకార్యములను తలచుకుని నిర్మలమైన జ్ఞానం కలవారు, చరమశ్లోకాన్ని ఎరిగినవారు ఆశ్రితసులభుడైన శ్రీకృష్ణస్వామికి దాసులు కాకుండా మరొకరికి అగుదురా!?" అంటూ పునరావృత్తి రహితమైన మోక్షాన్నిచ్చే పరమాత్మ మహోపకారాన్ని కీర్తిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-5-11) పాశురంలో "(పరాత్పరుడే ప్రాప్యప్రాపకమనే) జ్ఞానాన్ని పొంది, (అన్యుల వల్ల ఈ జ్ఞానానికి) విచ్ఛేదము లేనివార్లై, స్థిరముగా ఉన్నవారికి.. నిరతిశయ ఆనందరూపమైన మోక్షాన్ని కలుగచేసేవాడు, సర్వజ్ఞుడు అయిన శ్రీకృష్ణపరమాత్మ విషయమై అందమైన తిరుకురుకాపురి నిర్వాహకులైన శ్రీమత్ శఠకోపమునులు అనుగ్రహించిన స్వచ్ఛమైన జ్ఞానప్రదమైన వేయిపాశురాలలో ఈ పది పాశురాలు అధికరించినవారు పాపభూయిష్ఠమైన ముల్లోకాలలో ఉన్నప్పుడే విశదమైన పరిశుద్ధ జ్ఞానం కలవారగుదురు" అంటూ ఫలశృతిని కృపచేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

6-5-2023

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR


యతిరాజనాథవల్లి గోష్ఠి
7-6
పామరు
7-6
పామరు




**BOMMALA NALAYIRAM**



**7-6 PAAMARU**




**DASOHAM**






**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**




**PICS CREDIT
ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR**

# THIRUVAIMOZHI 7-6 PAAMARU

## 7-6 PAAMARU








## AVATHARIKA

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**





**6-5-2023**

**7-6-1**








**AVATHARIKA, PASURAM 1**

*1. పామరు మూవులగుమ్ పడైత్త। పల్పునాబావో।
పామరు మూవులగుమ్ అళన్ద। పల్పుపాదావో।
తామరై క్కణ్ణావో। తనియేన్ తని ఆళావో।
తామరై క్కైయావో। ఉన్నై ఎన్నుకొల్ శేర్వదువే॥

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**


ముల్లోకాలు అంటే ఏవి?
ఎందుకు ఆళ్వార్లు దుఃఖిస్తున్నారు?!

తి.మొ.(7-6) పామరు అవతారిక: "ఆళ్వార్లు ఆఝ్రియెఝ మరియు కఝ్వార్ తి.మొ.లలో అనుసంధించిన భగవద్గుణములను ప్రత్యక్షముగా అనుభవించాలని ప్రయత్నించి అది ఫలించక పోయేసరికి ఆర్తి అతిశయించి పరమపదములోని సర్వేశ్వరునికి వినపడేలా శ్రియఃపతి యొక్క ప్రాప్యప్రాపకత్వాది గుణములను చెప్తూ ఘోషిస్తున్నారు."
తి.మొ.(7-6-1) పాశురంలో "(సకల చరాచర) పదార్థములతో నిండి ఉన్న మూడు  లోకాలను సృజించిన పద్మనాభా! సకల చేతనాచేతనములతో కూడిన ముల్లోకాలను కొలిచిన శ్రీపాదపద్మములు కలవాడా! పుణ్డరీకాక్షుడా! ఒంటరినైన నాకు సాటిలేని రక్షకుడా! కమలముల వంటి శ్రీహస్తములు కలవాడా! నిన్ను ఎప్పుడు చేరెదనో కదా!" అంటూ దుఃఖిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



# THIRUVAIMOZHI 7-6
# PAAMARU




## 7-6-2

2. ఎన్నుకాల్ శేర్వదు అన్దో। అరన్ నాన్ముగన్ ఏత్తుమ్। శెయ్య
నిన్ తిరుప్పాదత్తై యాన్। నిల నీర్ ఎరి కాల్। విణ్ ఉయిర్
ఎన్ను ఇవైతాన్ ముదలా। ముర్రుమాయ్ నిన్ఱ ఎన్తాయో।
కున్ఱెడుత్తు ఆనిరై మేయ్త్తు। అవై కాత్త ఎజ్గాత్తావో॥

తి.మొ.(7-6-2) పాశురంలో "భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, ప్రాణులనే వీటిని మొదలుకుని సమస్త జగత్తుకు అంతరాత్మవై ఉన్న నా స్వామీ! గోవర్ధనగిరిని ఎత్తి ఆలమందలను మేపి వానిని కాపాడిన నా నాట్యకృష్ణుడా! రుద్రబ్రహ్మాదులు స్తుతించే అందమైన నీ శ్రీపాదపద్మములను నేనెప్పుడు చేరెదనో!?" అంటూ పరితపిస్తున్నారు ఆళ్వార్లు.

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

**6-5-2023**



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

# THIRUVAIMOZHI 7-6 PAAMARU






7-6-3

భక్తితో పరమాత్మను పొందగలమా!?
అనుష్ఠానంతో పరమాత్మను పొందగలమా!!?

తి.మొ.(7-6-3) పాశురంలో "గోవర్ధనగిరిని ఎత్తి రాళ్ళ వర్షమును అడ్డగించిన నా నర్తకుడా (గోపాలా)! పుష్పములతో కూడిన చల్లని తులసిని కిరీటమునందు ధరించినవాడా! కూర్చిన అందమైన ఎర్రని గన్నేరు పుష్పములు గల జటలను ధరించిన రుద్రునికి నిర్వాహకుడా! జ్ఞానపూర్తి కల బ్రహ్మకు నిర్వాహకుడా! (ఇది వరకే)వచ్చి నా పరిపూర్ణ ప్రాణము నీవే అయ్యావు, స్తుతించడానికి దుర్లభమైన కీర్తి కలవాడా! నిన్ను ఎక్కడ పొందేది?" అంటూ భగవదనుగ్రహాన్ని ప్రార్థిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-6-4) పాశురంలో "ప్రకాశించే ముల్లోకాలు నీవే(నీ అధీనమే), అక్కడ గొప్పవాడైన ముక్కంటి మరియు బ్రహ్మదేవుడూ నీవే (నీ అధీనమే), క్రూరమైన తేజస్సు కల వజ్రాయుధాన్ని హస్తమందు ధరించిన ఇంద్రుడు మొదలైన దేవతలూ నీవే (నీ అధీనమే), తేనెలూరే పుష్పములతో కూడిన చల్లని అందమైన తులసిని కిరీటమందు ధరించిన నా గోపాలుడా! నేను నిన్నెక్కడ పొందేది?" అంటూ సర్వమూ భగవదధీనమే కనుక ఆ స్వామిని పొందే ఉపాయమును అర్థిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-6-5) పాశురంలో "నా గోపాలుడా! నా గొప్ప నీలమాణిక్యమా! నీయొక్క తిరునాభికమలము నుండి ఉత్పన్నమైన ముల్లోకములలోని ఆయా విషయములందు నిండా మునిగిఉన్నాను! నా పూర్ణమైన ఆత్మగారు నీ దివ్యతేజో ప్రవాహరూపమైన పరమపదము నందు నిన్ను సేవించుట, పొందుట ఎన్నడో?!" అంటూ తమ సాధనానుష్ఠానమేమీ పరమాత్మ అనుగ్రహానికి కారణం కాదంటూ ఆ స్వామి కృపను ప్రార్థిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

3. కాత్త ఎమ్ కూత్తావో। మలై యేన్ది కల్ మారితన్నై।
పూత్తణ్ తుழాయ్ ముడియాయ్। పునై కొన్డై అమ్ శెమ్ శడైయాయ్।
వాయ్త్త ఎన్ నాన్ముగనే। వన్దు ఎన్ ఆరుయిర్ నీ ఆనాల్।
ఏత్త అరుమ్ కీర్తియినాయ్। ఉన్నై ఎఙ్గు త్తలైప్పెయ్వనే॥ 361





7-6-4




PASURAM 3,4,5

4. ఎఙ్గు త్తలైప్పెయ్ వన్ నాన్। ఎழిల్ మూవులగుమ్ నీయే।
అఙ్గు ఉయర్ ముక్కణ్ పిరాన్। పిరమపెరుమానవన్ నీ।
వెమ్కదిర్ వచ్చిరక్కై। ఇన్దిరన్ ముదలా దెయ్వమ్ నీ।
కొఙ్గు అలర్ తణ్ అమ్ తుழాయ్ ముడి। ఎన్నుడై కోవలనే॥




ఉపాయం ఉపేయం



ప్రాప్యం ప్రాపకం




7-6-5

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

8-5-2023

5. ఎన్నుడై కోవలనే। ఎన్ పొల్లా క్కరుమాణిక్కమే।
ఉన్నుడై ఉన్ది మలర్। ఉలగమవై మూన్డుమ్ పరన్దు।
ఉన్నుడై చ్చోది వెళ్ళత్తు। అకమ్బాల్ ఉన్నై క్కణ్డుకొణ్డిట్టు।
ఎన్నుడై ఆరుయిరార్। ఎఙ్గనేకొల్ వన్దెయ్దువరే॥

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# THIRUVAIMOZHI 7-6 PAAMARU





ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR



7-6-6

**PASURAM 6,7,8**

6. వన్దు ఎయ్దుమాఅఱియేన్। మల్గు నీలచ్చుడర్ త(ళ్లై)ప్ప।
శెమ్ శుడర్ శోదికళ్ పూత్తు। ఒరు మాణిక్కమ్ శేర్వదుపోల్।
అన్దరమేల్ శెమ్పట్టోడు। అడి ఉన్ది కై మార్ వుకణ్ వాయ్।
శెమ్ శుడర్ శోది విడ ఉఱై। ఎన్ తిరుమార్ బనైయే॥









7-6-7






మనం స్వామిని ఎలా ఆశ్రయించాలి?
ఆశ్రయణ విధము ఏమిటి?

తి.మొ.(7-6-6) పాశురంలో "మధ్యప్రదేశమందు పీతాంబరముతో కూడి నీయొక్క శ్రీపాదములు, తిరునాభి, శ్రీహస్తములు, వక్షస్థలము, తిరునేత్రములు, తిరుఅధరము (ఇవన్నీ) ఎర్రని కాంతిని వ్యాపింప చేస్తూ ఒక నీలమాణిక్యము (స్వామి యొక్క శ్యామల తిరుమేని) మీద ఎర్రని మాణిక్యములు వికసించినట్లు ప్రకాశిస్తుండగా పెరియపిరాట్టి వేంచేసి ఉన్న వక్షస్థలము కల శ్రియఃపతి పవళించగా వర్ధిల్లే నీయొక్క నీలమైన తేజస్సు సమృద్ధమై ఉన్నది. (నా సాధనానుష్టానంతో) వచ్చి (నిన్ను) పొందే విధము ఎఱుగను" అంటూ తమ ఉపాయరాహిత్యాన్ని విన్నవిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-6-7) పాశురంలో "లక్ష్మీదేవిని వక్షస్థలమందు కల నా స్వామీ! పర్వతపుత్రి పార్వతికి అర్ధశరీరాన్నిచ్చిన రుద్రునికి నిర్వాహకుడైన నా స్వామీ! నిత్యము వాగ్దేవి సరస్వతిని తన ముఖమునందు నిలిపిన చతుర్ముఖ బ్రహ్మకు నిర్వాహకుడైన నా స్వామీ! స్థిరముగా ఉన్న శచీపతి ఇంద్రునకు నిర్వాహకుడైన నా స్వామీ! (అండభిత్తిలో కూరుకుని ఉన్న) భూమిని విడదీసినవాడు, (రుద్రునికి అంతర్యామిగా) త్రిపురములను దహించినవాడు, (బ్రహ్మకు అంతర్యామిగా) ఇంద్రియములను జయించినవాడు, (ఇంద్రునకు అంతర్యామిగా) స్వర్గమును పాలించేవాడు అయిన సర్వేశ్వరుని దర్శించగలనా!?" అంటూ భయపడుతున్నారు ఆళ్వార్లు.

7. ఎన్ తిరుమార్బన్ తన్నై। ఎన్ మలై మగళ్ కూఱన్దన్నై।
ఎన్నుమ్ ఎన్ నామకళై। అకమ్బాల్ కొణ్డ నాన్ముగనై।
నిన్ద శశిపతియై। నిలఙ్గీణ్డు ఎయిల్ మూన్ఱు ఎరిత్త।
వెన్ఱు పులమ్ తురన్ద। విశుమ్బాలియై కాణేనో॥

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**





తి.మొ.(7-6-8) పాశురంలో "శరభమును చూసిన గుర్రము వలె, సింహమును చూసిన నక్క వలె, అప్పుడు (రామరావణ యుద్ధ సమయంలో) రాక్షసులు కూత వేస్తూ లంకను వదలి బిలము (సొరంగం)లో ప్రవేశించి దాక్కునేలా... బలం కల అందమైన పక్షి(గరుడాళ్వార్ల)ను నడిపించుకుని బలిష్టుడైన మాలి అనే రాక్షసుని సంహరించి ఇంకా మిగిలిన పరిజనాన్ని కొండల వలె పడవేసి నశింప చేసిన ఆ స్వామి(శ్రీరాముని) సేవించగలనా!?" అంటూ పరాత్పరుని విరోధి నిరసన స్వభావాన్ని స్మరిస్తున్నారు ఆళ్వార్లు.




7-6-8



**9-5-2023**

8. ఆళియై కాణ్ పరియాయ్। అరికాణ్ నరియాయ్। అరక్కర్
ఊళైయిట్టు అన్ఱు ఇలఙ్గైకడన్దు। పిలమ్ పుక్కు ఒళిప్ప।
మీళి అమ్ పుళ్ళై క్కడాయ్। విఱల్ మాలియైక్కొన్ఱు। పిన్నుమ్
ఆళ్ ఉయర్ కున్ఱుగళ్ శెయ్దు। అడర్ త్తానైయుమ్ కాణ్డుఙ్గొలో॥ 3

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**






7-7 ఏళైయరావి

7-7 ఏళైయరావి



# 7-7 AZHAIYARAVI









## DASOHAM




తాత్పర్యం
అందించిన పద్మజ
గారికి దాసోహం



PIC'S CREDIT

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA
DASI GUNTUR

# THIRUVAIMOZHI 7-7
# AZHAIYARAVI







7-7 AVATHARIKA

ప్రియుని గురించి చెలులతోనే కాక తల్లితో కూడా చెప్తున్నది నాయిక!!

ఏర్ఘ్రియరావి అవతారిక: "గత తి.మొ.లో పరాత్పరుని దివ్యతిరుమేని సౌందర్యాన్ని, కల్యాణగుణాలను అనుసంధించి, వానిని ప్రత్యక్షంగా అనుభవించాలని ఆశపడి, అది లభింపకపోయేసరికి పిరాట్టి అవస్థను పొంది స్వామి యొక్క సౌందర్యాదిగుణాలు తమను ఎలా బాధిస్తున్నాయో చెలులకు, తల్లికి కూడా బిడియాన్ని విడిచి తెలుపుతున్నారు పరాఙ్ముశనాయిక.

తి.మొ.(7-7-1) పాశురంలో "ఓ సఖియలారా! తల్లులారా! చపలురాళ్ళైన స్త్రీల యొక్క ప్రాణములను భక్షించుచున్న జంట మృత్యువులేమో తెలియలేకున్నాను లేదా సముద్రంవంటి చల్లని స్వభావము కల అందమైన శ్రీకృష్ణపరమాత్మ యొక్క తిరునేత్రములేమో ఎఱుగలేకున్నాను. సద్యోవికసిత (అప్పుడే వికసించిన) తామరపుష్పముల వలె చుట్టూ వచ్చి కనపడుతున్నవి సుమా! (ఇక) బాధపడున్న నేను ఏమి చేసెదను?" అంటూ కణ్ణపిరాన్ యొక్క తిరునేత్రసౌందర్యం తమను ఎంతగా బాధిస్తున్నదో తెలుపుతున్నారు నాయిక.

తి.మొ.(7-7-2) పాశురంలో "ఓ తల్లులారా! మీరు ఎంత నచ్చచెప్పినా, నిందించినా, (నన్ను మార్చాలని) స్థిరంగా ఉండి (ఈవిధంగా) నన్ను బాధించి ఏమి ప్రయోజనమ్?! (ఆ స్వామి తిరునేత్రముల) ప్రక్కనే వర్ధిల్లుతున్న కల్పలతయో చిగురో తెలియలేకున్నాను, చిలికిన వెన్నను అరగించిన కణ్ణపిరాన్ యొక్క తిరునాసిక.. నా మనస్సు లోపల ప్రజ్వలించే పెద్దదైన స్థిరమైన దీపము వంటి తేజస్సుతో నన్ను బాధిస్తున్నది" అంటూ శ్రీకృష్ణస్వామి తిరునాసిక సౌందర్యంతో తాము ఎలా నలిగిపోతున్నారో చెప్తున్నారు పరాఙ్ముశ నాయిక.








## 7-7-1





*1. ఏృ్ళాయర్ ఆవి ఉణ్ణుమ్। ఇణ్ణై కూట్రఙ్గళో అఱియేన్।
ఆ్ళి అమ్ క్కణ్ణపిరాన్। తిరుక్కణ్గళ్ కొలో అఱియేన్।
శూ్ళవుమ్ తామరై నాణ్మలర్ పోల్। వన్దు తోన్ఱుమ్ కణ్ణేర్।
తో్ళియర్ కాళ్ అన్నై మీర్। ఎన్ శెయ్‌కేన్ తుయరాట్టియేనే॥ 36

11-5-2023







తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం






## 7-7-2

PIC'S CREDIT

2. ఆట్టియుమ్ తూట్రియుమ్ నిన్ఱు। అన్నైమీర్ ఎన్నై నీర్ నలిన్దు ఎన్।
మాట్టియర్ కఱ్పకత్తిన్। వల్లియో కొ్ళున్దో అఱియేన్।
ఈట్టియ వెణ్ణెయ్ ఉణ్డాన్। తిరుమూక్కు ఎనదు ఆవియుళ్ళే।
మాట్టియ వల్ విళక్కిన్। శుడరాయ్ నిఱ్కుమ్ వాలియదే॥ 3628

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# THIRUVAIMOZHI 7-7 AZHAIYARAVI



ఒకదానిని మించి మరొకటి నాయికను బాధిస్తున్నాయి... ఇంతకీ ఏమిటవి?
ఇది ఒక్కటి బాగుంటే మిగిలినవన్నీ కూడా మరింత బాగుంటాయి...
ఏమిటది?!




తి.మొ.(7-7-3) పాశురంలో "విలక్షణమైన సాటిలేని పండో, పాపాత్మురాలినైన నాయొక్క క్రూరమైన పాపమో, సౌందర్యభరితమైన పగడపు ఎర్రని తునకయో ఎరుగను... నీలమేఘ శ్యాముడైన స్వామి యొక్క దొండపండు వంటి తిరుఅధరములు అన్ని వైపుల నుండి వచ్చి నా మంచి (స్వామి పైనే సక్తమైన) ప్రాణములను అపహరించడానికి చూస్తున్నవి" అంటూ స్వామి అధరసౌందర్యం తమను అంతం చేసేలా ఉందంటున్నారు నాయిక.

తి.మొ.(7-7-4) పాశురంలో "మంచి ప్రాణములను అపహరించడానికి చపలురాళ్ళైన స్త్రీల మీద వంగుతున్న నల్లని జంట ధనస్సులో, సౌందర్యపూర్ణుడైన మన్మధుని చెరుకు విల్లుయో, ఆ మన్మధునికి ప్రాణభూతుడైన తండ్రియైన శ్రీకృష్ణపరమాత్మ యొక్క ఆ కనుబొమ్మలు నా ప్రాణాల మీద నిత్యమూ స్థిరంగా ఉండి బాధిస్తున్నాయి" అంటూ కణ్ణపిరాన్ కనుబొమ్మలు కలచి వేస్తున్నాయంటున్నారు నాయిక.

తి.మొ.(7-7-5) పాశురంలో "అనునిత్యము స్థిరంగా ఉండి ప్రకాశించే ఎర్రని తేజస్సును వెదజల్లే తెల్లని మెరుపేమో లేక నా ప్రాణాన్ని బాధించే అందమైన ముత్యములో తెలియడం లేదు... గోవర్ధనగిరిని ఎత్తిన ఉపకారకుడైన శ్రీకృష్ణపరమాత్మ యొక్క చిరుదరహాసం నా ప్రాణాలను బాధిస్తున్నది... ఓ తల్లులా
రా! ఇక నాకు జీవించే ఉపాయము ఏ ఒక్కటీ తోచడంలేదు" అంటూ శ్రీకృష్ణస్వామి చిరునవ్వు సొగసు తమను బాధిస్తున్న విషయం చెప్తున్నారు నాయిక.

## 7-7-3



3. వాలియదు ఓర్ కనికొల్। వినై యాట్టియేన్ వల్ వినైకొల్।
కోలన్తిరళ్ పవళ। క్కొழுమ్ తుణ్డజ్గొలో అఱియేన్।
నీల నెడు ముగిల్పోల్। తిరుమేని అమ్మాన్ తొణ్డైవాయ్।
ఏలుమ్ ❶ తిశైయుళెల్లామ్। వన్దు తోన్టుమ్ ఎన్నిన్నుయిర్ క్కే॥


## 7-7-4

4. ఇన్ ఉయిర్క్కు ఏழுయర్ మేల్। వళైయుమ్ ఇణై నీలవిఱ్కొల్।
మన్నియశీర్ మదనన్। కరుప్పుచ్చిలైకొల్। మదనన్
తన్ ఉయిర్ త్తాదై। కణ్ణపెరుమాన్ పురువమవైయే।
ఎన్ ఉయిర్ మేలనవాయ్। అడుకిన్టన ఎన్టునిన్టే॥ 3(




తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం


PASURAM 3,4,5

## 7-7-5

13-5-2023

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

5. ఎన్టు నిన్టే తికழுమ్। శెయ్య ఈన్ శుడర్ వెణ్ మిన్నుక్కొల్।
అన్టి ఎన్ ఆవి అడుమ్। అణి ముత్తజ్గొలో అఱియేన్।
కున్టమ్ ఎడుత్త పిరాన్। ముఱువల్ ఎనదు ఆవి అడుమ్।
ఒన్టుమ్ అఱికిన్టిలేన్। అన్నైమీర్ ఎనక్కు ఉయ్విడమే॥

# THIRUVAIMOZHI
# 7-7 AZHAIYARAVI

# PASURAM 6,7,8

అందరికీ "ఔషధం(మందు)" అయినవాడు నాయికకు మాత్రం ఏమవుతున్నాడు?!

తి.మొ.(7-7-6) పాశురంలో "చపలురాళ్ళైన స్త్రీలకు, అసురులకు, రాక్షసులకు బ్రతికే స్థానము ఇంకెక్కడ ఉంటుందన్న విధంగా కాంతివంతమైన మకరకుండలాకారంగా వ్రేలాడుతున్న చిగురాకో! విశాలమైన ఫణములు(పడగలు) కలిగి విషము గ్రక్కే ఆదిశేషుని పర్యంకంగా కల శేషశాయి యొక్క అందమైన మకరకుండలములు కల చెవులే... ఒక్కసారి కూడా వదలకుండా నన్ను బాధిస్తున్నవి చూడండి!" అంటూ చెవుల సౌందర్యాన్ని తెలిపారు నాయిక.

తి.మొ.(7-7-7) పాశురంలో "ఓ తల్లులారా! చూడండి అంటూ మీకు చూపలేకపోతున్నాను... శుక్లపక్ష అష్టమినాడు కనిపించే చల్లని చంద్రుడో, ఆశపడేవారికి లభించే ఔషధ మూలికో, ఎత్తైన విశాలమైన చతుర్భుజములు కల సర్వేశ్వరుని అందమైన నుదురు (ఫాలభాగం) బలం చేర్చుకుని మరీ నా ఆత్మను బాధిస్తూ, పాపాత్మురాలినైన నాయొక్క ప్రాణాలను నశింపచేస్తుంది" అంటూ నుదుటి అందాన్ని వర్ణిస్తున్నారు నాయిక.

తి.మొ.(7-7-8) పాశురంలో "అందాన్నే ఆభరణంగా కల పద్మముల వంటి తిరునేత్రములు, తీగలాంటి తిరునాసిక, పగడముల వంటి తిరుఅధరములు, విల్లు వంటి కనుబొమ్మలు, ముత్యముల వంటి చల్లని చిరునవ్వు, చిగురు వంటి చెవులు, చల్లని చంద్రుని వంటి విశాలమైన నుదురు, జ్యోతిర్మండలమో అనిపించే తనందమే తనకాభరణమైన శ్రీకృష్ణ పరమాత్మ యొక్క తిరు ముఖమండలం పాపాత్మురాలినైన నా ప్రాణాలను అపహరిస్తున్నది" అంటూ కణ్ణన్ ముఖారవింద సౌందర్యం తమను బాధిస్తుందంటున్నారు పరాఙ్ముశ నాయిక.








**7-7-6**

6. ఉయ్‌విడమ్ ఏழையర్ క్కుమ్। అశురర్ క్కుమ్ అరక్కర్ కట్కుమ్।
ఎవ్విడమ్ ఎన్ఱు ఇలఙ్గి। మకరమ్ తழైక్కుమ్ తళిర్ కొల్।
పై విడ పామ్బు అణైయాన్। తిరుక్కుణ్డల క్కాదుకళే।
కైవిడల్ ఒన్ఱుమ్ ఇన్ఱి। అడుకిన్ఱన కాణ్మిన్‌గళే॥ 363




**7-7-7**

7. కాణ్మిన్గళ్ అన్నైయర్ కాళ్ ఎన్ఱు। కాట్టుమ్‌వాఱు అఱియేన్।
నాణ్ మన్ను వెణ్ తిఙ్గళ్‌కొళ్। నయన్దార్ కట్కు నచ్చు ఇలైకొళ్।
శేణ్ మన్ను నాల్ తడమ్ తోళ్। పెరుమాన్ తన్ తిరు నుదలే।
కోళ్ మన్ని ఆవి అడుమ్। కొడియేన్ ఉయిర్ కోళ్‌ఇழైతే। 363







**15-5-2023**

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**






**7-7-8**

8. కోళ్ ఇழై త్తామరైయుమ్। కొడియుమ్ పవళముమ్ విల్లుమ్।
కోళ్ ఇழై త్తణ్ ముత్తముమ్। తళిరుమ్ కుళిర్ వాన్ పిఱైయుమ్।
కోళ్ ఇழైయా ఉడైయ। కొழுమ్ శోదివట్టఙ్గొల్। కణ్ణన్
కోళ్ ఇழై వాణ్ ముగమాయ్। కొడియేన్ ఉయిర్ కొళ్ కిన్ఱదే॥ 36

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

# THIRUVAIMOZHI 7-7 AZHAIYARAVI









7-7-9

9. కొళ్ కిన్ఱ కోళ్ ఇరుళై। శుకిర్న్దిట్ట కొழుమ్ శురుళిన్।
ఉళ్ కొణ్డ నీల నల్ నూల్ తழைకొల్। అన్ఱు మాయన్ కుழల్।
విళ్ కిన్ఱపూమ్ తణ్ తుழాయ్। విరైనాఱ వన్దు ఎన్ ఉయిరై।
కళ్ కిన్ఱ వాఱఱియీర్। అన్నై మీర్ కழఱానిఱ్ఱిరే॥


సర్వేశ్వరుని సకలావయవాలకు ఉపమానం చెప్పిన నాయిక మరి స్వామి కేశములకు ఎలా చెప్తున్నారు? తెలుసుకుందామా?
అందరికీ స్వామి అయిన పరాత్పరుడ్ని "దొంగ" అని ఎందుకు భావిస్తున్నారు నాయిక?


తి.మొ.(7-7-9) పాశురంలో "(ప్రళయ సమయంలో) లోకములన్నింటా ఆవరించిన దట్టమైన చీకటి యొక్క పైభాగాన్ని తీసేస్తే లోపలున్న చిమ్మ చీకటిని పోలిన దారముల సమూహాలా! కాదు!! అవి ఆశ్చర్యకర చేష్టితములు చేసే కణ్ణపిరాన్ తిరుకేశములు!!! (ఆ కేశములు) సద్యోవికసిత పుష్పభరిత తులసి పరిమళ గుభాళింపులతో వచ్చి నా ప్రాణమును అపహరించే విధము మీరు తెలుసుకోలేరు.. ఓ తల్లులారా! పరుషమైన మాటలతో నన్ను బాధిస్తున్నారు" అంటూ శ్రీకృష్ణపరమాత్మ కేశపాశవర్ణన చేసారు నాయిక.
తి.మొ.(7-7-10) పాశురంలో "ముంగిటలో (వాకిట్లో) నిలుచున్నావు అంటూ వేలు చూపి బెదిరించి మీరు నన్ను చుట్టుముట్టి నిందిస్తున్నారు... కానీ దివ్యతేజోమయమైన మణుల కాంతితో ఈ ముల్లోకలంతా వ్యాపించి ఉన్న సర్వేశ్వరుని కిరీటానికే నా మనస్సు లోబడిపోయింది, ఓ తల్లులారా! ఇక నాపై మీకు ఆశ ఎందుకు?" అంటూ తమపై ఆశలు ఒదులుకొమ్మని, తమ యొక్క మళ్ళరాని స్థితిని తెలియ చేస్తున్నారు నాయిక.







7-7-10






10. నిఱ్ఱిముఱ్ఱత్తు ళెన్తు। నెరిత్త కైయరాయ్। ఎన్నైనీర్
శుఱ్ఱియుమ్ శూழ் న్దుమ్ వైదిర్। శుడర్ శోది మణినిఅమాయ్।
ముఱ్ఱ ఇమ్మూవులగుమ్। విరికిన్ఱ శుడర్ ముడిక్కే।
ఒత్తుమైక్కొణ్డదు ఉళ్ళమ్। అన్నై మీర్ నశై ఎన్ నుజ్గట్కే॥ 363





7-7-11

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

## PASURAM 9,10,11

తి.మొ.(7-7-11) పాశురంలో "(మన) కంటితో  చూడశక్యంకాని బ్రహ్మరుద్రేంద్రాదులకు కూడా అగోచరమైన శ్రీకృష్ణపరమాత్మను గురించి కురుకాపురీధీశులైన శ్రీమత్ శఠకోపమునులు సాయించిన భగవద్గుణ పరిపూర్ణమైన ఈ వెయ్యి పాశురాలలో విలక్షణమైన ఈ పది పాశురాలు సేవించినవారు నిత్య భగవద్గుణానుభవం లభించేలా నిత్యసూరులతో విశ్లేషమే లేకుండా నిత్యము కూడి ఉంటారు" అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

*11. కట్కరియ పిరమన్ శివన్। ఇన్దిరన్ ఎన్ఱు ఇవర్కుమ్।
కట్కరియ కణ్ణనై। కురుకూర్ శడకోపన్ శొన్న।
ఉట్కుడై ఆయిరత్తుళ్। ఇవైయుమ్ ఒరు పత్తుమ్ వల్లార్।
ఉట్కుడై వానవరోడు। ఉడనాయ్ ఎన్ఱుమ్ మాయారే॥

# 16-5-2023


ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



యతిరాజనాథవల్లి గోష్ఠి
7-8
మాయావామనసే
7-8
మాయావామనసే





# 7-8 MAYAVAMANANE




## దాసోహం



తాత్పర్యం
అందించిన పద్మజ
గారికి దాసోహం



**చిత్రాలు సేకరణ**

అడియేన్ నంబూరు శిరీష
రామానుజ దాసి
గుంటూరు

**THIRUVAIMOZHI 7-8**
**MAYAVAMANANE**

**PASURAM 4,5**








## 7-8-4





4. కళ్ళవిఴ్ తామరైక్కణ్। కణ్ణనే ఎనక్కొన్ఱ రుళాయ్।
ఉళ్ళదుమ్ ఇల్లదుమాయ్। ఉలప్పిల్లనవాయ్ వియవాయ్।
వెళ్ళ త్తడమ్ కడలుళ్। విడ నాగణైమేల్ మరువి।
ఉళ్ళ ప్పల్ యోకు శెయ్ది। ఇవై ఎన్న ఉపాయఙ్గళే॥








## 7-8-5

5. పాశఙ్గళ్ నీక్కి। ఎన్నై ఉనక్కే అఱ కొణ్డిట్టు। నీ
వాశ మలర్ తణ్ తుఴాయ్ముడి। మాయవనే అరుళాయ్।
కాయముమ్ శీవనుమాయ్। క్కఴివాయ్ పిఱప్పాయ్ పిన్నుమ్ నీ।
మాయఙ్గళ్ శెయ్తువైత్తి। ఇవై ఎన్న మయక్కుకళే॥ 3642

ఎన్నటికీ మారనిది, ఎప్పటికీ ఒకే పేరుతో ఉండేది ఏది????!!!!!

తి.మొ.(7-8-4) పాశురంలో "తేనెలూరే వికసించిన తామరల వంటి తిరునేత్రములు కల శ్రీకృష్ణపరమాత్మ నాకొక మాట అనుగ్రహించు! నాశరహితమైన నిత్యమైన చేతనులకును, నశ్వరమైన అశాశ్వతమైన అచేతనములకును నిర్వాహకుడా! జలసమృద్ధియైన విశాలమైన క్షీరసాగరమందు విషము చిమ్ముతున్న ఆదిశేష పర్యంకముపై పవళించి మనస్సులో పలు విధములైన (ఆశ్రితరక్షణోపాయ) చింతన చేస్తావు, ఇవి ఏమి ఉపాయములు?!" అంటూ సర్వేశ్వరుని జగద్రక్షణోపాయలకు ఆశ్చర్యచకితులౌతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-8-5) పాశురంలో "పరిమళభరిత పుష్ప సహిత తులసి మాలాలంకృత కిరీటధారీ! ఆశ్చర్యభూతుడా! బంధాలను తొలగించి నన్ను అనన్యార్హంగా (నీకే చెందినవాడిగా) స్వీకరించావు, (ఇకపై నీదరి చేర్చుకుని) అనుగ్రహించు; శరీరానికి, ఆత్మకు, నాశనముకు, పుట్టుకకు నీవే నిర్వాహకుడవు, మరి ఇంకా ఆశ్చర్యకర చేష్టితములు చేసి (నా అజ్ఞానాన్ని పోగొట్టావు కానీ నీదరికి చేర్చక సంసారంలో ఉంచావు) ఎందుకు భ్రమింపచేస్తున్నావు!?" అంటూ ప్రశ్నిస్తున్నారు ఈ తి.మొ. మొత్తానికి ప్రధానము (ఉయిర్ పాట్టు) అయిన ఈ పాశురంలో ఆళ్వార్లు.



**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

**18-5-2023**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

THIRUVAIMOZHI 7-8
MAYAVAMANANE

# PASURAM 6,7


## 7-8-6

మరుపు తెలివి
పాపం పుణ్యాం
జయము దుఃఖం

6. మయక్కా వామననే। మదియామ్ వణ్ణమ్ ఒన్రు అరుళాయ్।
అయర్ప్పాయ్ తేర్రముమాయ్। అழలాయ్ కుళిరాయ్ వియవాయ్।
వియప్పాయ్ వెన్రికళాయ్। వినైయాయ్ ప్పయనాయ్ పిన్నుమ్ నీ।
తుయక్కాయ్ నీ నిన్ర వాఱు। ఇవై ఎన్న తుయరఙ్గళే॥ 3643





## 7-8-7

స్థితి గమనం కామం క్రోదం

దుఃఖం

7. తుయరఙ్గళ్ శెయ్యుమ్ కణ్ణా। శుడర్ నీళ్ ముడియాయ్ అరుళాయ్।
తుయరమ్ శెయ్ మానఙ్గళాయ్। మదనాగి ఉగప్పైకళాయ్।
తుయరమ్ శెయ్ కామఙ్గళాయ్। తులైయాయ్ నిలైయాయ్ నడైయాయ్।
తుయరఙ్గళ్ శెయ్దువైత్తి। ఇవై ఎన్న శుణ్ణాయఙ్గళే॥ 3644

**18-5-2023**

తి.మొ.(7-8-6) పాశురంలో "(మహాబలిని) మోహింపచేసిన వామనా! (నిన్ను) తెలుసుకునే విధము ఒకటి అనుగ్రహించు! మరుపుకి-తెలివికి, శీతోష్ణములకు, ఆశ్చర్యకర పదార్థములకు- ఆశ్చర్యముకు, జయములకు, పుణ్య- పాపములకు, (వాటి) ఫలములకు మరియు దుఃఖమునకూ నీవే నిర్వాహకుడై ఉన్నావు, ఇవి ఏమి దుఃఖకరములైన పనులు?!" అంటూ పరస్పర విరుద్ధమైన పదార్థములను విభూతిగా కల స్వామి వైభవాన్ని కీర్తిస్తూనే, వారి లీలలు తమకు మాత్రం దుఃఖాన్నే కలిగిస్తున్నాయంటున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(7-8-7) పాశురంలో "ప్రకాశవంతమైన దీర్ఘమైన కిరీటము కలవాడా! (నీ కిరీట సౌందర్యం సేవించేవారికి, దానిని అందించక) దుఃఖాన్ని కలుగచేసే శ్రీకృష్ణపరమాత్మా! అనుగ్రహించు! దుఃఖకారకమైన దురభిమానులకు, గర్వమునకు, సంతోషమునకు, దుఃఖకారకమైన (శబ్దాది) విషయములకు, వాటియొక్క స్థితి గమనాదులకు కూడా నీవే నిర్వాహకుడవై దుఃఖములను కలుగ చేస్తున్నావు, ఇవి ఏమి లీలలయ్యా?!" అంటూ ప్రశ్నిస్తున్నారు ఆళ్వార్లు.


తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

PIC'S CREDIT


ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR




యతిరాజనాథవల్లి గోష్ఠి
7-9
ఎన్ఱైక్కుమ్
7-9
ఎన్ఱైక్కుమ్



**BOMMALA NALAYIRAM**



**7-9 ENRAIKKUM**







# DASOHAM



తాత్పర్యం అందించిన
పద్మజ గారికి దాసోహం


PIC'S CREDIT
ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR




THIRUVAIMOZHI 7-9
ENRAIKKUM

AVATHARIKA PASURAM 1







ADIYEN
NAMBURU SIRISHA
RAMANUJA DASI
GUNTUR

7-9
AVATHARIKA






ADIYEN
NAMBURU SIRISHA
RAMANUJA DASI
GUNTUR

7-9-1



1. ఎన్రైక్కుమెన్నై। ఉయ్యక్కొణ్డుపోగియ।
అన్రైక్కన్రెన్నై। తన్నాక్కియెన్నాల్తన్నై।
ఇన్తమిழ் పాడియ ఈశనై। ఆదియాయ్
నిన్ర ఎన్ శోదియై। ఎన్ శొల్లి। నిల్పనో॥

అందరిని ఒక్కసారి అనుగ్రహించే పరమాత్మ ఆళ్వార్ల విషయంలో ఏమి చేసాడు?!

తి.మొ.(7-9) ఎన్రైక్కుమ్ అవతారిక: "నీమీదే భక్తి కలిగిన నన్ను ఇంకా ఈ సంసారంలో ఉంచావెందుకు?" అని ఆళ్వార్లు పరమాత్మను ప్రశ్నించగా, "మీచే తిరువాయ్మొழி ప్రబంధం పూర్తి చేయించదలచాను, అప్పటి వరకు వేచి ఉండండి" అని శ్రియఃపతి శెలవివ్వగా... "వ్యాసపరాశరాది గొప్ప జ్ఞానులెంతో మంది ఉండగా, ఇంత గొప్ప కార్యం దాసునికి అనుగ్రహించిన నీయొక్క గొప్ప ఉపకారానికి నేనేమి ప్రత్యుపకారం చేయగలను స్వామీ?!" అంటూ ఆళ్వార్లు సంభాషించుటయే ఈ తి.మొ. "ఎన్రైక్కుమ్". తి.మొ.(7-9-1) పాశురంలో "ఎల్లప్పుడూ ఆయాకాలాలలో (విషయవాసనలలో) సంచరించే నన్ను ఉజ్జీవింపచేసి, నన్ను తానుగా (పరిపూర్ణజ్ఞానిగా) చేసి, నా చేత తనగురించి ఇంపైన ద్రవిడభాషలో పాడించుకున్న సర్వేశ్వరుని, కారణభూతుడై నిలచిన నా పరజ్యోతి స్వరూపుని గురించి ఏమని కీర్తించి స్థిమితపడగలను?" అంటూ నైచ్యానుసంధానం చేస్తూ కృతజ్ఞతో తల్లడిల్లుతున్నారు ఆళ్వార్లు.

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం




20-5-2023

PICS CREDIT

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



**THIRUVAIMOZHI 7-9**
**ENRAIKKUM**

7-9-2



## PASURAM 2,3,4,5

# 22-5-2023

2. ఎన్ శొల్లి నిఱ్పన్। ఎన్ ఇన్ ఉయిర్ ఇన్ఱొన్ఱాయ్।
ఎన్ శొల్లాల్ యాన్ శొన్న। ఇన్ కవి ఎన్బిత్తు।
తన్శొల్లాలాన్ఱన్నై। కీర్తిత్తమాయన్। ఎన్
మున్ శొల్లుం। మూవురువామ్ ముదల్వనే॥

తిరువాయ్మొఴ్ళి సేవించినవారికి ఎందుకింత గౌరవం?!

తి.మొ.(7-9-2) పాశురంలో "నాయొక్క మంచి ఆత్మ (భగవదనుగ్రహానికి పాత్రమయిన ఆత్మ) ఇప్పుడు ఒక వస్తువు అయ్యేలా అనుగ్రహించాడు, నా మాటలతో నేను చెప్పిన మధురమైన కవిత్వం (తిరువాయ్మొఴ్ళి) అని ప్రసిద్ధి చేయించి, తన వాక్కు చేత తానే తనను కీర్తించుకున్న ఆశ్చర్యభూతుడు, నాకు ముందు (సంతగా) చెప్పించువాడు, మూడు రూపములు ధరించినవాడు (బ్రహ్మ-రుద్ర-ఇంద్రాదులకు అంతర్యామి), కారణభూతుడైన సర్వేశ్వరునికి ఏమి చెప్పి నిలిచేది!?" అంటూ తమచే ప్రబంధ రచన చేయించాడు స్వామి అంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-9-3) పాశురంలో "కారణభూతుడైన సర్వేశ్వరుడు 'ఇతడు కవిత్వం చెప్పడానికి తగినవాడు' అని తన గురించిన జ్ఞానాన్ని నాకు ఇచ్చి, నా నాలుక మొదటకు వచ్చి నిలచి విలక్షణమైన భోగ్యమైన కవిత్వము (తిరువాయ్మొఴ్ళి)ను పరిశుద్ధులైన ప్రధానమైన భక్తులు (ముముక్షువులు)కు (భోగ్యమయేలా) (భక్తామృతం - తొణ్డర్కముదు వలె) తానే తన గురించి చెప్పి, నా వాక్కుకు కారణమైన స్వామిని ఎప్పుడు మరువగలను?!" అంటూ పరమాత్మ ఉపకారాన్ని ఎన్నటికీ మరువలేనంటున్నారు ఆళ్వార్లు.


7-9-3



తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

3. ఆముదల్వనివనెన్ఱు। తన్ తేర్ర్తి। ఎన్
నాముదల్వన్దుపుకున్దు। నల్ ఇన్ కవి।
తూముదల్ప త్తర్కు। త్తాన్ఱన్నై శొన్న। ఎన్
వాయ్ ముదలప్పనై। ఎన్ఱుమఱప్పనో॥

# PICS CREDIT



# ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



7-9-4

4. అప్పనై ఎన్ఱు మఱప్పన్। ఎన్నాకియే।
తప్పుతలిన్ఱి। తన్నైక్కవితాన్ శొల్లి।
ఒప్పిలా తీవినైయేనై। ఉయ్యక్కొణ్డు।
శెప్ప మేశెయ్దు। తిరికిన్ఱ శీర్ కణ్డే॥

7-9-5

5. శీర్ కణ్డు కొణ్డు। తిరున్దు నల్లిన్ కవి।
నేర్ పడయాన్ శొల్లుమ్। నీర్మై ఇలా మైయిల్।
ఏర్విలా ఎన్నై। తన్నాక్కి ఎన్నాల్ తన్నై।
పార్ పరవిన్కవి। పాడుమ్ పరమరే॥


తి.మొ.(7-9-4) పాశురంలో "నన్ను పరికరంగా చేసుకుని నిర్దోషంగా తన గురించి కవిత్వాన్ని (తిరువాయ్మొఴ్ళిని) తానే చెప్పి, సాటిలేని చెడ్డపాపములు కల నన్ను ఉజ్జీవింప చేసి, రక్షిస్తూ ఉన్న సర్వేశ్వరుని కల్యాణగుణములను చూసి కూడా ఉపకారకుడైన ఆ స్వామిని ఎప్పటికి మరువగలను?!" అంటూ పరాత్పరుని మరిచే ప్రసక్తే లేదంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-9-5) పాశురంలో "(సర్వేశ్వరుని) కల్యాణగుణములను తెలుసుకుని, అనుసంధించి, నేర్పుతో విలక్షణమైన మధురమైన కవిత్వాన్ని తగిన విధంగా చెప్పడానికి తగిన జ్ఞానాది గుణాలు (నాలో) లేనందున... కవితేచ్ఛ లేని నన్ను తనతో సమానంగా చేసుకుని నా చేత తన విషయమై భూలోకమంతా వ్యాపించేలా ఇంపైన కవిత్వం పాడించిన పరాత్పరుడు" అంటూ సర్వోత్కృష్టుడైన స్వామి వైభవాన్ని కొనియాడుతున్నారు ఆళ్వార్లు.

**THIRUVAIMOZHI 7-9**
**ENRAIKKUM**








**7-9-6**





6. ఇన్ కవి పాడుమ్। పరమ కవికళాల్।
తన్కు విత్తాన్ తన్నై। ప్పాడు వియాదు। ఇన్న
నన్గు వన్దు ఎన్నుడనాక్కి। ఎన్నాల్ తన్నై।
వన్-విపాడుం। ఎన్ వైకున్ద నాదనే॥


లీలావిభూతిలో, నిత్యవిభూతిలో ఉన్నవారందరూ కలసి అనుసంధించినా తృప్తి తీరనటువంటి గొప్ప ఉపకారం ఏమి చేసాడు సర్వేశ్వరుడు?!!!

తి.మొ.(7-9-6) పాశురంలో "మధురమైన కవిత్వం చెబుతున్న గొప్ప కవులు (వ్యాస, పరాశరాది ఋషులు, ముదలాళ్వార్లు) చేత తన విషయమైన కవిత్వంచే తాను తనను ప్రతిపాదించుకొనక ఇప్పుడు చక్కని సంతోషంతో వచ్చి, నన్ను పరికరంగా చేసుకుని నాచేత తనను గురించి గొప్ప కవిత్వం చెప్పించుకుంటున్నాడు నా పరమపదనాథుడు" అంటూ వైకుణ్ఠనాథుని సౌశీల్యమును తలచి తృప్తులవుతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-9-7) పాశురంలో "శ్రీవైకుణ్ఠనాథునిగా నా క్రూరపాపములను నశింప చేయుచున్న పరిశుద్ధ స్వభావం కలవాడై, నన్ను తనతో సమానంగా (జ్ఞానపూర్ణునిగా) చేసుకుని, తనను పరమపదనాథుడు అని కీర్తించేలా.. ఉదారమైన, ఇంపైన కవిత్వము(తిరువాయ్మొళ్ళి)ను చేయించిన పరిశుద్ధ స్వభావుని ఎన్నాళ్ళు ధ్యానించి తృప్తి చెందుతాను?!" అంటూ కాలతత్త్వమున్నంత వరకూ సర్వేశ్వరుని ఉపకారాన్ని అనుసంధించినా తృప్తి తీరదంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-9-8) పాశురంలో "(తన విషయమై కవిత్వం చెప్పుటకు) యోగ్యత లేని నన్ను తనతో సమానంగా చేసి, నా చేత తన విషయమై సౌశీల్యాన్ని పొందే విధంగా మధురమైన కవిత్వమును చెప్పించుకున్న విధమునకు... సుదర్శనమును ధరించిన అందమైన శ్రీహస్తము కల నా ఉపకారకుడైన స్వామి యొక్క కీర్తిని... భూలోకమందున్న వారియొక్క మరియు ఊర్ధ్వలోకమందున్న వారియొక్క స్వభావమంతా కలసినవాడనై అనుసంధించినా తృప్తుడనగుదునా?!" అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

# PASURAM ,6,7,8






**23-5-2023**


**7-9-7**




**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

7. వైకున్దనాదన్। ఎన్వల్ వినైమాయ్ న్దఅ।
శెయ్కున్దన్దన్నై। ఎన్నాక్కి ఎన్నాల్దన్నై।
వైకున్ద నాకపుకళ్। వణ్ ఇన్ కవి।
శెయ్కున్దన్ తన్నై। ఎన్నాళ్ శిన్దిత్తు ఆర్వనో॥






**7-9-8**




**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

8. ఆర్వనో ఆళియఙ్గై। ఎమ్బిరాన పుగళ్।
పార్ విణ్ నీర్ ముర్రుం। కలన్దుపరుకిలుం।
ఏర్విలా ఎన్నై। తన్నాక్కి ఎన్నాల్ తన్నై।
శీర్ పెఱఇన్కవి। శొన్న తిఱత్తుక్కే॥

THIRUVAIMOZHI 7-9
ENRAIKKUM

# PASURAM 9,10,11




భూత,
వర్తమాన,
భవిష్యత్
కాలములు

7-9-9


ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR




బాధలో ఉన్నారా! ఐతే, ఈ పాశురాలు సేవిద్దామా!! అమ్మో! మాకు రావంటారా?! అర్థం తెలియదంటారా?!! అయినా పరవాలేదు, ఎందుకంటే.....
ఈ పాశురాలు ఎలా సేవించినా ఆనందాన్నే ఇస్తాయి!!!

తి.మొ.(7-9-9) పాశురంలో "ఉపకారస్మృతి లేని నన్ను తనతో సమానంగా చేసి, నా చేత తన వైభవానికి తగిన విధంగా అనేకములైన మధురములైన పాశురములను చెప్పించిన ఉపకారమునకు... ఆరంభించిన పనికి తగిన సామర్థ్యం కల శ్రియఃపతి యొక్క కళ్యాణగుణాలు భూత-భవిష్యత్ కాలాలలో అనుసంధించినా తృప్తి తీరతుందా!?" అంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-9-10) పాశురంలో "ఉపకారానికి ప్రత్యుపకారము నా ఆత్మయే అని (అనుకున్నా) పరిశీలించి చూస్తే అప్పుడు అది కూడా ఆ స్వామిదే (అని తెలుస్తుంది), నా చేత తనను (గురించి) మృదువైన భోగ్యమయిన కవిత్వం (తిరువాయ్మొழி)తో పాడించుకున్న ఆ స్వామికి ఎంతమాత్రము ఒక్కటి కూడా ఇక్కడ (భూలోకంలో), అక్కడ (పరమపదంలో) చేయతగినది లేదు!" అంటూ ప్రత్యుపకార రహితమైనది పరాత్పరుని వైభవమంటున్నారు ఆళ్వార్లు.

9. తిఱత్తుక్కే ❶ తుప్పర వాం। తిరుమాలిన్సీర్।
ఇఱప్పెదిర్ కాలం। పరుకిలుమార్వనో।
మఱప్పిలా ఎన్నై। త్తన్నాక్కి ఎన్నాల్ తన్నై।
ఉఱప్పల ఇన్కవి। శొన్న ఉదవిక్కే॥







తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

## 25-5-2023

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR




7-9-10








10. ఉదవిక్కైమ్మాఱు ఎన్నుయిరెన్న ఉర్ట్రెణ్ణిల్।
అదువుమఱ్ఱాజ్గవన్తన్నదు। ఎన్నాల్‌త్తన్నై।
పదవియ ఇన్ కవి। పాడియ అప్పనుక్కు।
ఎదువు మొన్రుమిల్లై। శెయ్‌వదిజ్గుమజ్గే॥

తి.మొ.(7-9-11) పాశురంలో "ఈలోకం (లీలావిభూతి)లోను, పైలోకం (నిత్యవిభూతి)లోను కూడా శ్రియఃపతి తప్ప (మరొక ఉపాయం) లేనిదానిని (రక్షకాంతర శూన్యత్వమును) అనుసంధించి, ఆ విధంగానే ఉన్న కురుకాపురీధీశులైన శ్రీమత్ శఠకోపమునులు ఇదే విధమైన అభినివేశంతో సాయించిన సాటిలేని వేయి పాశురాలలో ఈ పది పాశురాలను.. ఏ విధముగా (త్రికరణశుద్ధి రహితంగా) అనుసంధించినా (మోక్ష)ఆనందాన్నే ఇస్తాయి" అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




TRIKARANASHUDDHI








7-9-11

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

*11. ఇజ్గుం అజ్గుమ్। తిరుమాల్ అన్ఱి ఇన్మై కణ్డు।
అజ్గనే। వణ్ కురుకూర్ ❷ చ్చడకోపన్।
ఇజ్గనేశొన్న। ఓర్ ఆయిరత్తుళ్ ఇప్పత్తుమ్।
ఎజ్గనే శొల్లిలుమ్। ఇన్బమ్ పయక్కుమే॥




# 7-10 ఇన్బమ్ పయక్క


7-10 ఇన్బమ్ పయక్క





**BOMMALA NALAYIRAM**



**7-10 INBAMPAYAKKA**




**DASOHAM**

**PICS CREDIT ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**




**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**




**THIRUVAIMOZHI 7-10 INBAM PAYAKKA**


**AVATHARIKA, PASURAM 1**





7-10 AVATHARIKA










# 7-10-1 ప్రదక్షిణం







**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

*1. ఇన్బమ్ పయక్క। ఎழில் మలర్ మాదరుమ్ తానుమ్। ఇవ్వేழులకై
ఇన్బమ్ పయక్క ఇనిదుడన్ వీర్ర్రిరున్దు।ఆళ్ కిన్ద ఎజ్గళ్ పిరాన్।
అన్బుర్ర్రు అమర్ న్దు రైకిన్ద। అణి పొழில్ శూழ் తిరువాఱన్ విళై।
అన్బుర్ర్రు అమర్న్దు వలమ్ శెయ్దు। కైతొழుమ్ నాళ్ కళుమ్ ఆకుజ్గొలో॥ 3660

తిరువాయ్మొళ్ళి వినడానికే ఈ దివ్యదేశానికి తాయార్ల సమేతంగా పరమాత్మ వేంచేసి ఉన్నాడట... అది ఏ దివ్యదేశం?

తి.మొ.(7-10) ఇన్బమ్ పయక్క అవతారిక: "ఈ తి.మొ.లో శ్రీమన్నారాయణుడు తమ చేత చేయించిన తిరువాయ్మొళ్ళిని ప్రత్యుపకారంగా తిరువాఱన్ విళై దివ్యక్షేత్రమందు తాయార్ల సమేతంగా పరమప్రీతితో వేంచేసి ఉన్న తిరుకుఱళప్పన్ స్వామికి విన్నవించి వాచాకైంకర్యం చేయాలనుకుంటున్నారు ఆళ్వార్లు"
తి.మొ.(7-10-1) పాశురంలో "(పరమాత్మతో పరస్పర అనుభవ జనిత) సుఖము కలిగేలా అందమైన కమలవాసిని అయిన తాయార్లు తానును, ఈ సప్తలోకములకు ఆనందం కలుగునట్లు ప్రీతితో వేంచేసి ఉండి పరిపాలించుచున్న మాకు ఉపకారకుడైన సర్వేశ్వరుడు... ప్రీతితో అమరికతో నిత్యవాసం చేయుచున్న... అందమైన పూలతోటలతో చుట్టబడిన తిరువాఱన్ విళై దివ్యదేశమును ప్రేమతో అమరి ఉండి ప్రదక్షిణము చేసి నమస్కరించే రోజులు సంభవిస్తాయా!" అని ఆశపడుతున్నారు ఆళ్వార్లు.

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

**26-5-2023**

**PIC'S CREDIT**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



**THIRUVAIMOZHI**
**7-10-INBAMPAYAKKA**

**PASURAM 2,3**

# 27-5-3023

ప్రదక్షిణం











తిరువాఱన్ విళై



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



తిరుకురళప్పన్ - తిరువారన్ విళై


**7-10-2**

ఈ దివ్యదేశంలో పన్నీరు చల్లుతూ ప్రదక్షిణం చెయ్యాలి!
ఏ దివ్యదేశం? ఎందుకు??.....


తి.మొ.(7-10-2) పాశురంలో "ఒక్క సంశయము లేకుండా సంభవించునా! (అని ఆలోచించక) విశాలమైన లోకాలన్నీ రెండడుగులే అయ్యే విధంగా పెరిగిన శ్రీ వామన స్వామి (తిరుకుఱళప్పన్) అమరికతో నిత్యవాసం చేయునట్టియు మరియు విశాలమైన ఆకాశమందు ఉజ్వలమైన జండాలు కల మేడలు, ఉన్నతములైన ప్రాకారములతో పరివేష్ఠితమైన తిరువాఱన్ విళై దివ్యదేశమందు మంచి పరిమళభరిత తీర్థము(పన్నీరు)ను తీసుకు వెళ్ళి చల్లుతూ ప్రదక్షిణము చేసి అంజలి ఘటించుట జరుగునా!" అంటూ ఆశపడుతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-10-3) పాశురంలో "నిత్యము సంభవించునా! గోవిన్దుడు, మధుసూదనుడు, తేజోసింహం అయిన స్వామిని సొగసుగా నడుస్తున్న గరుడాళ్వార్లను అధిరోహించగా సేవించి, అంజలి చేసి అంతమాత్రమే కాక ఆ సర్వేశ్వరుడు నిత్యవాసం చేయునట్టియు మరియు ( ఆ తిరుకుఱళప్ప స్వామి) అనంతమైన కళ్యాణగుణములను పాడుతూ చతుర్వేదములు, పఞ్చమహాయజ్ఞములు, షడంగాలు అభ్యసించువారు వేంచేసి ఉన్నట్టియు గొప్ప తోటలతోనున్న తిరువాఱన్ విళై దివ్యదేశమును ప్రతిదినము ఆశ్రయించుట సంభవించునా!?" ఆ భాగ్యం కలుగునా అంటున్నారు ఆళ్వార్లు.

2. ఆకుఙ్గొల్ ఐయమ్ ఒన్ఱు ఇన్ఱి। అగల్ ఇడముర్రవుమ్ ఈరడియే।
ఆకుమ్ పరిశు నిమిర్న్ద। తిరుక్కుఱళప్పన్ అమర్ న్దు ఉఱైయుమ్।
మాగమ్ తిగళ్ కొడిమాడఙ్గళ్ నీడు। మదిళ్ తిరువాఱన్ విళై।
మా గన్దనీర్ కొణ్డు తూవి వలమ్ శెయ్దు। కైతొళుక్కూడుఙ్గొలో॥ 3661









మధుసూధన



తేజొ సింహం



గోవిందా



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



**7-10-3**

3. కూడుఙ్గొల్ వైగలుమ్। కోవిన్దనై మదుశూదనై కోళరియై।
ఆడుమ్ పఱవైమిశైక్కణ్డు। కైతొళుదు అన్ఱి అవన్ ఉఱైయుమ్।
పాడుమ్ పెరుమ్పుకళ్ నాల్ మఱై వేళ్వైఐన్దు। ఆఱఙ్గమ్ పన్నినర్ వాళ్.
నీడుపొళిల్ తిరువారన్ విళైతొళ। వాయ్క్కుఙ్గొల్ నిచ్చలుమే॥ 3662

## తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

**PICS CREDIT**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**
**27-5-2023**

**THIRUVAIMOZHI 7-10**
**INBAM PAYAKKA**

# PASURAM 4,5

## 7-10-4












**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

4. వాయ్ క్కుజ్గొల్ నిచ్చలుమ్। ఎప్పొழுదుమ్ మనత్తిజ్గ నినైక్క-ప్పెఱ।
వాయ్క్కుమ్ కరుమ్బుమ్ పెరుమ్ శెన్నెలుమ్। వయల్ శూழ் తిరువాఱన్ విళై।
వాయ్క్కుమ్ పెరుమ్ పుకழ் మూవులకీశన్। వడమదురైప్పిఱన్ద।
వాయ్కుమ్ మణి నిఱ క్కణ్ణపిరాన్ తన్। మలర్ అడిప్పోదుగళే॥ 3663






**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**





## 7-10-5



5. మలర్ అడిప్పోదుగళ్ ఎన్ నెఞ్జత్తె ప్పొழுదుమ్। ఇరుత్తి వణజ్గ।
పలరడియార్ మున్బు అరుళియ। పామ్బణైయప్పన్ అమర్న్దుఱైయుమ్।
మలరిన్ మణి నెడు మాడజ్గళ్ నీడు। మదిళ్ తిరువాఱన్ విళై।
ఉలకమ్ మలి పుకழ்పాడ। నమ్ మేల్ వినై ఒన్ఱుమ్ నిల్లా కెడుమే॥ 3664

**29-5-2023**

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

**PIC'S CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

మన పాపాలు పోవాలంటే ఏమి చెయ్యాలి?
దివ్యదేశ సందర్శనం ఎప్పుడెప్పుడు చెయ్యాలి?

తి.మొ.(7-10-4) పాశురంలో "నిండైన చెఱుకుతోటలు, పొడవుగా పెరిగిన ఎర్రధాన్యపు చేలతో పరివేష్టితమైన తిరువాఱన్ విళై దివ్యదేశమందు అపరిమిత కీర్తి కలవాడు, ముల్లోకాలకు అధిపతి, ఉత్తర మధురనందు అవతరించినవాడు, (ఆశ్రితులు అనుభవింప) యోగ్యమైన నీలమణి వంటి కాంతి కల శ్రీకృష్ణపరమాత్మ యొక్క దివ్య శ్రీ చరణారవిందములను నిత్యమూ, ఎల్లప్పుడూ ఇక్కడ నుండే మనసులో ధ్యానించే భాగ్యము కలుగుతుందా!" అంటూ భావిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(7-10-5) పాశురంలో "వికసించి ఉన్న తన దివ్య శ్రీపాదపద్మములను నా మనసునందు ఎల్లప్పుడూ స్థిరంగా ఉంచి ఆశ్రయించే విధంగా పలు శ్రీవైష్ణవుల కంటే ముందుగా అనుగ్రహించిన శేషశాయి అమరికతో నిత్యవాసం చేసేది, పుష్పాలతో కూడిన మణినిర్మితమైన పెద్ద మేడలు, గొప్ప ప్రాకారములు కల తిరువాఱన్ విళై దివ్యదేశమందు వేంచేసి ఉన్న శ్రియఃపతి యొక్క లోకప్రసిద్ధమైన కళ్యాణగుణములను గానం చేస్తే మనమీద ఉన్న పాపాలు ఒక్కటి కూడా మిగలక నశించిపోతాయి" అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

**PASURAM 9,10,11**

**THIRUVAIMOZHI 7-10 INBAM PAYAKKA**








పరమ రహస్యమైన శరణాగతి (చరమశ్లోకము)ని గీతాచార్యుడు అర్జునునికి ఎందుకు బోధించాడు?భగవద్రామానుజులు ఆర్తికలవారికెందుకు చెప్పారు?!

తి.మొ.(7-10-9) పాశురంలో "క్రూరపాపములు మనసున నిలువకుండా నిర్మలమైన జ్ఞానాన్ని అనుగ్రహించే పరమపదము వెళ్ళి చేరడం జరిగితే, నాలుక చేత మనసు చేత ఆ (దివ్యదేశానికి) అనుకూలమైన పనులు చేసి పొంది అందరూ చేరి నమస్కరించేది, తోటలతో కూడినది అయిన తిరువాఅన్ విళై అనే దివ్యదేశమును ఆదరించి, ప్రదక్షిణ చేసి, నమస్కరించడం (మనోవాక్కాయములచే త్రివిధ కైంకర్యములు) సంభవించునా అని నా మనసు చింతించును" అనుట ద్వారా పరమపదమును కూడా కాదని తమ మనసు తిరువాఅన్ విళై అనే దివ్యదేశమునే ఆదరిస్తుందని చెప్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(7-10-10) పాశురంలో " మనోవాక్కాయములచే భూసురులైన ముముక్షువుల సమూహం ఆశ్రయించేది, మనసును ఆనందింప చేసేది అయిన తిరువాఅన్ విళై అనే దివ్యదేశములో నిత్యవాసం చేసే పరమ పావనునికి శేషమైన తర్వాత నా మనసు మరొక దానియందు లగ్నమవదు అని సర్వేశ్వరునికి తెలుసు, మనసు చేసే మాయలు ఆ స్వామి ఎరుగనివి ఒక్కటీ లేదు" అంటున్నారు ఆళ్వార్లు.






**7-10-9**



9. తీవినై ఉళ్ళత్తిన్ శార్వల్లవాగి। తెళి విశుమ్బు ఏఱల్ ఉర్రాల్।
నావినుళ్ళుమ్ ఉళ్ళత్తుళ్ళుమ్। అమ్మైద తొழிలినుళ్ళుమ్ నవిన్రు।
యావరుమ్ వన్దు వణఙ్గుమ్ పొழிల్। తిరువాఅన్ విళై అదనై।
మేవి వలమ్ శెయ్దు కైతొழக్కూడుఙ్గొల్। ఎన్నుమ్ ఎన్ శిన్దనైయే॥3668








**7-10-10**





10. శిన్దైమఱ్ఱొన్రిన్ తిఱత్త తల్లాత్తన్మై। తేవపిరాన్ అఱియుమ్।
శిన్దైయినాల్ శెయ్వ దాన్ అఱియాదన। మాయఙ్గళ్ ఒన్రు మిల్లై।
శిన్దైయినాల్ శొల్లినాల్ శెయ్కైయాల్। నిలత్తేవర్ కుழுవణఙ్గుమ్।
శిన్దై మకిழ் తిరువాఅన్ విళై ఉఱై। తీర్త్తనుక్కు అర్రపిన్నే॥ 3669

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

తి.మొ.(7-10-11) పాశురంలో "పరిశుద్ధుడైన సర్వేశ్వరునికి శేషపడిన తర్వాత వేరొక ఉపాయం లేదని తలచి, ఆ పావనునికే అధీనం చేసిన మనసు కలవారై సుందరమైన తిరుకురుకాపురీ ధీశులైన శ్రీమత్ శఠకోపమునులు సాయించిన పవిత్రమైన వేయిపాశురాలలో ఈ పది పాశురాలు అభ్యసించిన వారిని దేవతలు అనునిత్యం 'పావనులు' అని తమ పట్టమహిషులకు చెప్తారు (కొనియాడతారు)" అంటూ ఫలశ్రుతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.








**7-10-11**





**1-6-2023**

**PICS CREDIT**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

*11. తీర్త్తనుక్కఱ్రపిన్। మఱ్ఱోర్ శరణ్ ఇల్లై ఎన్రెణ్ణి। తీర్ త్తనుక్కే
తీర్త్త మనత్తననాకి। శెழுమ్ కురుకూర్ చ్చడకోపన్ శొన్న।
తీర్త్తఙ్గళ్ ఆయిరత్తుళ్। ఇవై పత్తుమ్ వల్లార్ కళై। త్తేవర్ వైకల్
తీర్ త్తఙ్గళే ఎన్రు పూశిత్తు నల్ గి ఉఱైప్పర్। తమ్ దేవియర్కే॥ 3670
తీర్ త్తఙ్గళే ఎన్రు పూశిత్తు నల్ గి ఉఱైప్పర్। తమ్ దేవియర్కే॥ 3670